ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

# సుఖ అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

సోమవారం 01 జూలై 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 103 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## సింగరేణి సీఎండీకి 'ట్రీ మ్యాన్' అవార్డు



# రేవంత్ సర్కారు సరికొత్త నిర్ణయం..

## ఊరూరా.. మీ సేవా!



**హైదరాబాద్,అక్షరం న్యూస్ :**

తెలంగాణ ప్రభుత్వం మహిళల ఉపాధికి సరికొత్త ఆలోచనలు చేస్తోంది. ఇప్పటికే క్యాంటీన్లను నిర్వహించే కార్యక్రమాన్ని సీఎం రేవంత్?రెడ్డి మహిళలకు అప్పగించారు. ఈ క్రమంలో మరో కొత్త కార్యక్రమాన్ని ముందుకు తీసుకువస్తున్నట్టు తెలుస్తోంది. దీనిలో భాగంగా ఆన్?లైన్? సేవలను వినియోగించుకునేందుకు ఈ చాన్స్? ఇస్తున్నట్టు సమాచారం.

ఆన్?లైన్ ద్వారా ప్రభుత్వ, ప్రైవేట్?కు చెందిన వందలాది సేవలందిస్తున్న మీ సేవా కేంద్రాలను ఊరూరా ఏర్పాటు చేయాలని రేవంత్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మహిళాశక్తి పథకం కింద రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాల మహిళలకు వీటిని మంజూరు చేయనున్నట్లు ప్రభుత్వ అధికారులు తెలిపారు.

ఆగస్టు 15లోపు ప్రారంభించాలని..

ఆగస్టు 15 నాటికి వీటిని ప్రారంభించాలని రేవంత్ సర్కార్ ఆలోచన చేస్తుంది. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 4,525 మీ సేవా కేంద్రాలున్నాయి. వీటిలో మూడు వేల వరకు నగర, పట్టణ ప్రాంతాల్లో ఉన్నాయి. రాష్ట్రంలో 12,769 గ్రామ పంచాయతీలుండగా%౯% వేయిన్నర వరకే గ్రామాలున్నాయి. ధ్రువీకరణ పత్రాలతో పాటు ఆధార్ సేవలు, దరఖాస్తులు , చెల్లింపులు సహా 150 కి పైగా ప్రభుత్వ, 600కు పైగా ప్రైవేటు కార్యకలాపాల కోసం గ్రామీణ ప్రాంతాల ప్రజలు

## వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం..

### ఈ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే ఛాన్స్..!



# విద్యుత్తు ప్రైవేటీకరణకు కాంగ్రెస్ కుట్ర

**అందుకే బిల్లుల వసూలు కాంట్రాక్ట్ అదానీ కంపెనీకి**
**ఇది పాతబస్తీకే పరిమితం కాదు.. రాష్ట్రమంతా ఉంటది**
**సబ్సిడీలు, ఉచిత కరెంటు బంద్**
**మోటర్లకు మీటర్లు పెడుతరు**
**ప్రైవేట్ వ్యక్తులకు అప్పగిస్తే విద్యుత్తు వ్యవస్థ నాశనం**
**మోదీ కనుసన్నల్లోనే సీఎం రేవంత్‌రెడ్డి వ్యవహారం**
**జగదీశ్‌రెడ్డి మండిపాటు**



హైదరాబాద్, జూన్ 30 (అక్షరం న్యూస్: విద్యుత్తు రంగాన్ని ప్రైవేటీకరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి జీ జగదీశ్‌రెడ్డి విమర్శించారు. పైలెట్ ప్రాజెక్టుగా ఓల్డ్‌సిటీలో విద్యుత్తు బిల్లుల వసూళ్లను అదానీ కంపెనీకి అప్పగిస్తామని లీకులివ్వడం తొలిమెట్టని, అది పాతబస్తీకే పరిమితం కాదని, రాష్ట్రమంతా అమలవుతుందని చెప్పారు. ఇక విద్యుత్తు ఉద్యోగుల పాత్ర నామమాత్రమవుతుందని, వ్యవస్థ మొత్తం నాశనమవుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. దీనిపై విద్యుత్తు ఉద్యోగులు, వినియోగదారులు ఉద్యమించాల్సిన సమయం వచ్చిందని చెప్పారు.

విద్యుత్తు బిల్లుల వసూలు కాంట్రాక్ట్ అంశంపై ప్రభుత్వం స్పష్టమైన వైఖరి తెలపాలని డిమాండ్ చేశారు. తెలంగాణభవన్‌లో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ విద్యుత్తు వ్యవస్థ ప్రైవేట్‌కు వెళ్తే

# వాళ్లకేమో పదవులు వీళ్లకేమో జైళ్లా

**.రేవంత్ పై హరీష్ మండిపాటు**
**నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్**
**గ్రూప్ మెయిన్ నిష్పత్తి పెంచాల్సిందే**
**అప్పుడేమో హామీలు.. ఇప్పుడేమో నిరుద్యోగులపై లాఠీలా**

కాంగ్రెస్ ప్రభుత్వంలో బల్మూరి వెంకట్, తీన్మార్ మల్లన్నకు ఉద్యోగాలు వచ్చాయని.. ధర్నాలు చేస్తున్న గ్రూప్స్ అభ్యర్థులకు మాత్రం రాలేదని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు.. హైదరాబాద్ గాంధీ ఆసుపత్రిలో దీక్ష చేస్తున్న విద్యార్థి నాయకుడు మోతీలాల్‌ను ఆయన పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ,. నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలంటూ మోతీలాల్ నాయక్ నిరాహార దీక్ష చేస్తున్నారని తెలిపారు. దీక్ష విరమించాలని




# భద్రాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టులో అగ్ని ప్రమాదం

### జెన్ కో అధికారులతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్ష



భద్రాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టులో శనివారం సంభవించిన అగ్ని ప్రమాదంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్ష నిర్వహించారు. మధిరలోని క్యాంపు కార్యాలయంలో జెన్‌కో థర్మల్ డైరెక్టర్లు, చీఫ్ ఇంజినీర్లతో ప్రమాదంపై ఆరా తీశారు.


పిడుగుపాటు కారణంగా జరిగిన ప్రమాదంలో వాటిల్లిన నష్టంపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం తీవ్రత పెరుగకుండా కేవలం గంటలోనే మంటలను అదుపులోకి తీసుకువచ్చినట్లు డిప్యూటీ సీఎంకు అధికారులు వివరించారు. సమీపంలో ఉన్న హెవీ వాటర్ ప్లాంట్ మణుగూరు, పినపాక, అశ్వాపురంల నుంచి ఫైర్ ఇంజిన్లను రప్పించి మంటలను అదుపులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు.భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లో జరిగిన అగ్ని ప్రమాదాన్ని తనిఖీ చేయడానికి సోమవారం భోపాల్ నుంచి బీహెచ్ఈఎల్ బృందం వస్తున్నట్లు పేర్కొన్నారు.

నిపుణుల పరిశీలన అనంతరం నష్టానికి సంబంధించిన అంచనా వస్తుందని పేర్కొన్నారు. అయితే, ప్రమాదంపై సమగ్ర నివేదిక తయారు చేసి ఇవ్వాలని అధికారులకు భట్టి ఆదేశించారు. యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణకు కావాల్సిన చర్యలు తీసుకోవాలని జెన్‌కో థర్మల్ డైరెక్టర్ లక్ష్మయ్య, చీఫ్ ఇంజినీర్ రత్నాకర్, బిచ్చన్నలను ఆదేశించారు.

# బిఆర్ఎస్ తప్పులనే కాంగ్రెస్ చేస్తోంది

## కేంద్రమంత్రి బండి సంజయ్

ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల విషయంలో గతంలో బీఆర్ఎస్ చేసిన తప్పునే కాంగ్రెస్ చేస్తోందని బీజేపీ నేత, కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. పార్టీలు ఈ విషయంలో ఆలోచన చేయాలన్నారు. కరీంనగర్ లోని మహాశక్తి ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలున్న చోట మాత్రమే నిధులిస్తూ.. బీజేపీ ఎమ్మెల్యేలున్న చోట నిధులు ఇవ్వడం లేదంటూ సంజయ్ ఆరోపించారు.



# అమ్మ పేరుతో ఒక మొక్క నాటండి.

### మన్‌కీ బాత్‌లో ప్రధాని మోదీ పిలుపు



ఢిల్లీ: ప్రతి నెల చివరి ఆదివారం ప్రజలనుద్దేశించి ప్రధాని మోదీ జరిపే 'మన్ కీ బాత్'కార్యక్రమం ఇవాళ పునఃప్రారంభించారు. మోదీ మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టాక జరిగిన తొలి మన్ కీ బాత్ ఇదే. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ కోసం అందరూ కట్టుబడి ఉండాలని సూచించారు.

# వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం..

తెలంగాణలో రాగల మూడురోజులు పాటు వర్షాలు కొనసాగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. పలుచోట్ల బలమైన భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. మరికొన్ని చోట్ల ఉపరితల గాలులు వీస్తాయని హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. వాయువ్య, పశ్చిమ మధ్య బంగాళాఖాతం పరిసర ప్రాంతాల్లో కేంద్రీకృతమైన ఆవర్తనం ప్రభావంతో ఉత్తర ఒడిశా తీరానికి దగ్గరలో వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని వాతావరశాఖ తెలిపింది. ప్రస్తుతం ఇది సముద్ర మట్టానికి 5.8 కిలో మీటర్ల ఎత్తులో ఏర్పడిందని పేర్కొంది. రాబోయే రెండురోజుల్లో వాయువ్య దిశగా కదిలే అవకాశం ఉందని పేర్కొంది.

ఆదివారం నుంచి సోమవారం వరకు మలుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, మహబూబాబాద్, వరంగల్‌లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. పలుచోట్ల బలమైన ఉపరితల గాలులు వీస్తాయని పేర్కొంది. జూలై 2 వరకు ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలో గంటకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తాయని హెచ్చరించింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24 గంటల్లో ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, కొత్తగూడెం, హన్మకొండ, ములుగు, వరంగల్, ఖమ్మం, సూర్యాపేట, నాగర్ కర్నూల్, వనపర్తి, మహబూబ్‌నగర్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిశాయి. అత్యధికంగా కొత్తగూడెం జిల్లా ములకలపల్లిలో అత్యధికంగా 87 మిల్లీమీటర్ల వర్షాపాతం నమోదైంది.

# సింగరేణి సీఎండీకి 'ట్రీ మ్యాన్' అవార్డు

హైదరాబాద్,జూన్ 30 (అక్షరం న్యూస్): సింగరేణి సంస్థ సీఎండీ ఎన్ బలరామ్‌కు 'ట్రీ మాన్ ఆఫ్ తెలంగాణ' అవార్డు లభించింది. సింగరేణిని పర్యావరణ అనుకూల సంస్థగా మార్చడంతోపాటు స్వయంగా 18 వేలకుపైగా మొక్కలను నాటి ప్రజల్లో పర్యావరణ స్ఫూర్తిని పెంచినందుకు, తెలంగాణలోని 6 జిల్లాల్లో 35 చిన్న అడవులను (మినీఫారెస్ట్) సృష్టించినందుకు ఈ అవార్డు వరించింది.

శనివారం రాత్రి హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో గ్రీన్ మ్యాపుల్ ఫౌండేషన్ ఆయనకు ఈ అవార్డును ప్రదానం చేసింది. వక్తలు మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణకు బలరామ్ చేస్తున్న కృషిని ప్రశంసించారు. పచ్చదనాన్ని పెంపొందించేందుకు సింగరేణి పలు కార్యక్రమాలను చేపడుతున్నదని, సింగరేణి బడుల్లో పిల్లలకు పర్యావరణ సిలబస్‌ను బోధిస్తున్నామని బలరామ్ వివరించారు.

ఈ నేపథ్యంలో సీఎంపీడీఐ 2021-22లో తమ సంస్థను 'కార్బన్ న్యూట్రాలిటీ కంపెనీ'గా గుర్తించిందని తెలిపారు. ఈ ఏడాది 40 లక్షల మొక్కలను నా టేందుకు సింగరేణి సిద్ధమైందని, వనమహోత్సవంలో భాగంగా 2 వేల మొక్కలను నాటాలని వ్యక్తిగత లక్ష్యంగా పెట్టుకున్నానని వెల్లడించారు. గ్రీన్ మ్యాపుల్ ఫౌండేషన్ నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ఎండీ అశుతోష్ వర్మ, ఎన్టీపీసీ, ఆయిల్ ఇండియా తదితర కంపెనీల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అమ్మ పేరుతో ఒక మొక్క నాటండి.

అమ్మ పేరుతో ప్రతి ఒక్కరు ఒక్కో మొక్క నాటాలని పిలుపునిచ్చారు. తద్వారా తల్లిలాంటి ప్రకృతిని కాపాడుకున్నవారిమౌతాం అని వివరించారు. ఎన్డీఏకి మూడో సారి అధికార పగ్గాలు అప్పగించినందుకు మోదీ.. దేశ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

అరకు కాఫీ రుచులను గుర్తు చేసుకున్న మోదీ..

మన్ కీ బాత్ ప్రసంగం సందర్భంగా అరకు కాఫీ రుచులను వివరిస్తూ ప్రధాని మోదీ కొన్ని ఫొటోలు ఎక్స్‌లో షేర్ చేశారు. ఏపీ స్పెషల్ కాఫీ గురించి ఆయన ప్రస్తావించారు. అరకు ఏజెన్సీలో పండించే కాఫీ గురించి మోదీ దేశ ప్రజలకు వివరించారు.

అల్లూరి సీతారామరాజు జిల్లాలో అరకు కాఫీని అధిక మొత్తంలో పండిస్తారని తెలిపారు. ఈ కాఫీ అద్భుతమైన రుచి, సువాసనకు ప్రసిద్ధి చెందిందని కొనియాడారు. స్థానిక ఉత్పత్తులు ప్రజాదారణ పొందాలని ప్రధాని మోదీ పేర్కొన్నారు. 2016 లో చంద్రబాబు తో కలిసి కాఫీ తాగిన ఫొటోను మోదీ ఎక్స్‌లో షేర్ చేశారు.

# రేవంత్ సర్కారు సరికొత్త నిర్ణయం..

పట్టణాలు, నగరాల్లోని కేంద్రాల వద్దకు వెళ్లాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం మహిళాశక్తి పథకం కింద మీ సేవా కేంద్రాలను అందుబాటులోకి తేవాలని నిర్ణయించింది.

విలేజ్ ఆర్గనైజేషన్ పేరిట మహిళా శక్తి మీ సేవ కేంద్రాలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తుంది. సెంటర్? ఏర్పాటుకు ?2.50 లక్షల రుణాన్ని స్త్రీ నిధి ద్వారా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంజూరు చేస్తుంది. వీటితో ప్రభుత్వాధికారుల పర్యవేక్షణలో పేరొందిన కంపెనీల నుంచి కంప్యూటర్లు, ప్రింటర్లు, జీపీఎస్, బయోమెట్రిక్ పరికరాలు , కెమెరా, ఇంటర్నెట్ కనెక్షన్ కొనుగోలు చేయాలి. కేంద్రాలు ప్రారంభమైన తర్వాత మహిళా సంఘాలు రుణాన్ని నెలనెలా తిరిగి చెల్లించాల్సి ఉంటుంది.

ఆపరేటర్ల ఎంపిక, శిక్షణకు చర్యలు..

స్త్రీనిధిలో స్థానికంగా ఉన్న గ్రామ పంచాయతీ, ప్రభుత్వ పాఠశాల, రైతు వేదిక అంగన్వాడీ కేంద్ర భవనాలు , ఇతర ప్రభుత్వ భవనాలు, వాటి ప్రాంగణాల్లో మీ సేవ కేంద్రానికి 10 అడుగుల పొడవు, పది అడుగుల వెడల్పుతో వసతి కల్పిస్తారు. ఈ నెలాఖరు వరకు ఆపరేటర్ల ఎంపిక అనంతరం వారికి నెలరోజుల పాటు శిక్షణ ఇచ్చి మౌలిక వసతులు కల్పించిన అనంతరం ఆగస్టు 15 నాటికి వాటిని ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తోంది.

# పివి ఆర్థిక విధానాలను పట్టించుకోని మోడీ

ఇందిర ఎమర్జెన్సీని పదేపదే ప్రస్తావించి..కాంగ్రెస్‌ను ఇరుకున పెట్టే ప్రయత్నాలు చేస్తున్న ప్రధాని మోడీ.. ఆర్థిక సంస్కరణలపైనా ఇదే విధానం అవలంబిస్తే బాగుండేది. దార్శనికుడు దివంగత ప్రధాని పివి నరసింహారావు అనుసరించిన ఆర్థిక విధానాలను అవలోకనం చేస్తే మంచిది. ప్రపంచానికి ఆదర్శంగా మన ఆర్థిక విధానాలు అవలంబించి...కొడిగట్టిన భారత ఆర్థిక వ్యవస్థను దేదీప్యమానంగా వెలిగించిన మహాను భావుడు పాములపర్తి వెంకట నరసింహారావు అనడంలో సందేహం లేదు. గత పదేళ్లుగా దేశ అర్థికరంగం కుదేలయ్యింది. జిఎస్టీ గురించి పదేపదే గొప్పలు చెబుతున్న మోడీ రాష్ట్రపతి ప్రసంగంలోనూ దీనిని మరోమారు ప్రస్తావించారు. కానీ క్షేత్రస్థాయిలో జిఎస్టీ వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మాత్రం పట్టించుకోవడం లేదు. డాలర్ మారకం రేటు పెరుగుతోంది. వడ్డీరేట్లు పెరుగుతున్నాయి.నిత్యావసర ధరలు అమాంతంగా పెరుగుతున్నాయి. ఇలా ఎందుకు జరుగుతుందో పరిశీలన చేసే ఓపికా,చిత్తశుద్ది ప్రధాని మోడీకి లేదు. ఆయనకు ఎవరు సలహాలు ఇస్తున్నారో కానీ దేశ ఆర్థిక వ్యవస్థ మాత్రం బతికి బట్టకట్టేలా లేదు. సామాన్యులు దర్జాగా బతకగలిగిన నాడే జిడిపి లెక్కలు బాగున్నట్లు గుర్తించాలి. సామాన్యులు ఇల్లు కట్టుకున్ననాడే మన ఆర్థిక వ్యవస్థ బాగున్నట్లుగా గుర్తించాలి. ఇవన్నీ మోడీకి తెలియవా అంటే తెలుసు. కానీ తెలుసుకుని బాగుచేద్దామన్న సంకల్పమే కానరావడం లేదు. మోడీ ఆర్థిక విధానాలపై వారి లెక్కలు వారికి ఉన్నాయి. వారంతా మేం బ్రహ్మాండగా పాలిస్తున్నామని అనుకుంటున్నారు. పదేళ్ల తరవాత కూడా చావుదప్పి కన్నులొట్టబోయినట్లుగా, బొటాబొటి మెజార్టీతో అధికారంలోకి వచ్చినా... ప్రజలంతా మోడీకి జై కొట్టారని భావిస్తున్నారు. కానీ మోడీ తీసుకుంటున్న నిర్ణయాలు సామాన్యులకు చేటుగా మారాయి. ఉదాహరణకు జిఎస్టీకి సంబంధించి తీవ్ర ప్రభావం చూపుతున్న నిర్ణయాలపై చర్చించడం లేదు. అప్పు చేసి, పొదుపు చేసుకుని హెల్త్ ఇన్సూరెన్స్, లైఫ్ ఇన్సూరెన్స్ కడుతున్నవారు జిఎస్టీ రూపంలో భారీగగా పన్నులు కట్టి నష్టపోతున్నారు. పాలసీలపై బాదుడు దారుణంగా ఉంది. పేద, మధ్య తరగతి ప్రజలు చెమటోడ్చి కడుతున్న పాలసీలపై 18 శాతం జిఎస్టీ కట్టించుకుంటున్నారు. ఇంతమొత్తంలో కట్టడం వల్ల సామాన్యులు కుదేలవుతున్నారు. దీనిపై ఎవరు కూడా చర్చించడం లేదు. ఇలాంటి బాదుళ్లు ఎన్నో ఉన్నాయి. వీటిని ఎక్కడా చర్చించడం లేదు. రాజనీతిజ్ఞత,ఆర్థిక సంస్కరణాలాభిలాష అన్నవి ప్రతిభ ఉండి అమలు చేయగల ధైర్యం ఉన్న నేతకు మాత్రమే సొంతం. ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన నాటికి దేశాన్ని కుదిపి వేస్తున్న ఆర్థిక సంక్షోభాన్ని చాకచక్యం గా పరిష్కరించి, దేశానికి బంగారు బాట వేసిన ధీశాలి పివి నరసింహారావు. దేశానికి అవసరమైన ఆర్థిక,రాజకీయ సంస్కరణలతో ముందుకు సాగిన రాజనీతిజ్ఞుడు పీవీ. కానీ ఆయన సంస్కరణలను మరింత ముందుకు తీసుకుని వెళ్లేలా తరవాతి ప్రభుత్వాలు విఫలం అయ్యాయి. పదేళ్లపాటు యూపిఎ ప్రభుత్వంలో ప్రధానిగా ఉన్న నాటి ఆర్థికమంత్రి మన్మోహన్ సింగ్ కూడా మళ్లీ వీటిని సమర్థంగా ముందుకు తీసుకుని వెళ్లలేకపోయారు. నేటి ప్రధాని మోడీ హయాంలో కూడా ఆర్థిక విధానాలు సక్రమంగా అమలు కావడం లేదు. తాను తీసుకుని వచ్చిన జిఎస్టీ గురించి గొప్పలు చెప్పడమే తప్ప అవి ప్రజలపై ఏ మేరకు విష ప్రభావం చూపుతున్నాయో గమనించడం లేదు. బిజెపిలో ఉన్న నేతలు కూడా దీనిగురించి చర్చించడం లేదు. ఇప్పుడు ఎన్‌డిఎ పక్షాలు అయినా ఈ జిఎస్టీ బాదుడు గురించి చర్చించాలి. లేకుంటే వారిని కూడా ప్రజలు క్షమించారు. ఆర్థిక సంస్కరణ అన్నది ప్రజలను కష్టాలు, నష్టాల నుంచి గట్టెక్కించేలా ఉండాలి. కానీ జిఎస్టీతో కష్టాలు, నష్టాలే తప్ప ప్రజలకు ఒనగూరు తున్న ప్రయోజనం లేదు. బ్యాంకులు దివాళా తీయడం మొదలు, బ్యాంకులకు లక్షల కోట్లు ఎగవేసిన
కొందరు విదేశాలకు ఉడాయించారు. ఇలాంటి మోసాలను నిరోధించేలా మోడీ చర్యలు తీసుకోలేక పోయారు. మరో పదేళ్లు మోడీ అధికారంలో ఉన్నా ఇవి సాధ్యపడవని గుర్తించాలి. బ్యాంకులకు రుణాలను ఎగవేసి, దేశాన్ని ముంచేసి పారిపోయిన వారిని వెనక్కి రప్పించి కఠిన చర్యలు తీసుకోవడంలో మోడీ విఫలం అయ్యారు. ఎందరో ఎంపిలు, మంత్రుల్లో ఆర్థిక ఎగవేతదారులుగా ఉన్నా వారిపై చర్యలు తీసు కోవడం లేదు. అందుకే ఆనాటి పరిస్థితులను నేటితో పోల్చుకోవాల్సి వస్తుంది. పివి తీసుకున్న నిర్ణయాల వల్ల సామాన్యులకు ఎంతో మేలు జరిగింది. ఆధునిక భారతంలో ఆర్థిక సంస్కరణలను మనదేశం అవలబిం చడం వల్లనే ఇవాళ మనమంతా ఈ స్థితిలో ఉన్నాం అని చెప్పుకోవడానికి దివంగత ప్రధాని పివి నరసింహా రావును నిత్యం స్మరించుకోవాల్సింది. ఆర్థిక సంస్కరణలను ప్రతిపాదించినప్పుడు యధావిధిగానే కమ్యూనిస్టులు వ్యతిరేకించారు. అయితే ఆయన ధైర్యంగా వీటిని ముందుకు తీసుకుని వెళ్లి అమలు చేసిన ధీశాలి. పివి సంస్కరణలతో ప్రపంచంతో వాణిజ్యం పెరగడమే గాకుండా,మన యువత విదేశాలకు చదువులకు, ఉద్యోగాలకు వెళ్లగలిగే అవకాశాలను అందిపుచ్చుకున్నారు. దేశం తీవ్ర ఆర్థికసంక్షోభంలో ఉన్నప్పుడు ,ఊహించని రీతిలో ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టి మార్కెట్ సరళీకరణ విధానాన్ని రూపొందించి భారత్‌కు మార్గాన్ని చూపారు. ఇప్పుడా మార్గంలోనే మన ఆర్థిక వ్యవస్థ నడుస్తోంది. ఆయన చూపిన బాట నుంచి పక్కకు తప్పినప్పుడల్లా మళ్లీ సంక్షోభాలు ఎదుర్కొంటున్నాం.సంక్షోభ సమయంలో, ఆర్థిక వ్యవస్థ గాడితప్పుతున్న నేపథ్యంలో, ప్రతి ఒక్కరికీ పీవీ ఆర్థిక సంస్కరణలే గుర్తుకు వస్తున్నాయి. రాజకీయాల్లో అరుదైన వ్యక్తిత్వాలు కలిగిన వారు బహు అరుదుగా వస్తుంటారని పివి ఆనాడే నిరూపించారు. అలాగే పదవుల కోసం వెంపర్లాడుతున్న నేటి రాజకీయాల్లో పదవులు వాటంతటవే వెతుక్కుంటూ రావడం...వాటికి వన్నె తేవడం కూడా పివికి మాత్రమే దక్కింది. ఆనాడు పివి అనే మహానుభావుడు ప్రధాని కాకుంటే భారత ఆర్థికస్థితి ఏమయ్యేదో అన్న భయం ఇప్పుడు కలుగుతోంది. అలాంటి మహానుభావుడు పివి రూపంలో భారతదేశానికి సాక్షాత్కరించడం కూడా దేశం చేసుకున్న అదృష్టంగా చూడాలి. భారతదేశ ఆర్థికి స్థితిగతులను బేరీజు వేసుకున్నప్పుడు పివికి ముందు పివి తరవాత అన్న లెక్కలు వేసుకునే స్థితి మనది. రాజకీయాల్లో రాణించడం కోసం ఎత్తులు పై ఎత్తులు వేస్తూ..ఎదుటి వారిని బురిడీ కొట్టించడం అవసరమైతే ప్రత్యర్థులను మట్టుపెట్టడం లాంటి నేటితరం రాజకీయాల్లో అరుదైన వ్యక్తిత్వం కలిగిన మహానుభావుడు దివంగత పివి నరసింహారావు. ఆయన పాలనా సంస్కరణలతో దేశానికి అలాగే కాంగ్రెస్ పార్టీకి చరిత్రలో లిఖించదగ్గ ఘట్టాలను అందించారు. రాజకీయాల్లో స్థితప్రజ్ఞత ఉన్న అరుదైన నేతల్లో పివి ముందుంటారు. ఆయన స్వార్థం కోసం ఏనాడూ రాజకీయాలు చేయలేదు. అలాగే ఆయనలోని స్వార్థం దేశానికి మంచి చేయాలన్న తపన తప్ప మరోటి కాదు. అపర చాణుక్యుడు అంటూ ఆయనను కీర్తించినా రాజకీయాల కోసం తన చాణక్యాన్ని ఎప్పుడూ ప్రదర్శించలేదు. రాజకీయాలను ఆమూలాగ్రం ఔపోసన పట్టిన ఘటికుడు ఆయన. అందుకే వాటిని అర్థం చేసుకుని అందుకు అనుగుణంగా పాలన చేసి..తిరుగలేని నేతగా రుజువు చేసుకున్నారు.



# విద్యుత్తు ప్రైవేటీకరణకు కాంగ్రెస్ కుట్ర

సబ్సిడీలు, రైతులకు ఉచిత కరెంటు ఇక అమలు కాదని, వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెడతారని హెచ్చరించారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వంపై ఒత్తిడి వచ్చినా విద్యుత్తు రంగాన్ని ప్రైవేట్‌కు అప్పగించడానికి కేసీఆర్ అంగీకరించలేదని గుర్తుచేశారు. ప్రధాని మోదీ కనుసన్నల్లోనే రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్నారని, అందుకే మోదీ, అదానీ విధానాలను తెలంగాణలో రేవంత్‌రెడ్డి అమలు చేస్తున్నారని విమర్శించారు.

పాతబస్తీ ప్రజలను అవమానిస్తున్న రేవంత్
ఓల్డ్‌సిటీలో 45 శాతమే కరెంటు బిల్లులు వసూలవుతున్నాయని, అందుకే వసూలు బాధ్యతను అదానీ కంపెనీకి అప్పగిస్తున్నట్టు ఢిల్లీలో రేవంత్‌రెడ్డి చెప్పినట్టు మీడియాలో వార్తలు వచ్చాయని జగదీశ్‌రెడ్డి గుర్తుచేశారు. రేవంత్ మాటలు పూర్తి అబద్ధమని, పదేండ్ల బీఆర్‌ఎస్ పాలనలో ఓల్డ్‌సిటీ నుంచి 97-98 శాతం వసూలయ్యాయని తెలిపారు. రేవంత్‌రెడ్డి చర్యలు ఓల్డ్‌సిటీ ప్రజలను అవమానించేలా ఉన్నాయని మండిపడ్డారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిందని, ఓల్డ్‌సిటీలో 200 యూనిట్లలోపే కరెంటు బిల్లు వచ్చే కుటుంబాలు ఎకువ ఉన్నాయని పేర్కొన్నారు.

అలాంటప్పుడు బిల్లుల వసూలు ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వడం ఎందుకని ప్రశ్నించారు. బిల్లుల వసూలు చేతగాక ప్రైవేట్ వ్యక్తులకు ఇస్తున్నారా? లేక విద్యుత్తు రంగాన్ని ప్రైవేటుపరంచేయాలని చూస్తున్నారా? అని నిలదీశారు. సింగరేణి బొగ్గు గనుల వేలంలో డిప్యూటీ సీఎం భట్టి పాల్గొన్నారని, శ్రావణపల్లి బొగ్గు గని వేలాన్ని ఎందుకు ఆపలేదని నిలదీశారు. బీఆర్‌ఎస్ హయాంలో ఎప్పుడూ వేలంలో పాల్గొనలేదని స్పష్టంచేశారు. బొగ్గు గనులను లీజుకు తీసుకున్న కంపెనీలను తాము అనుమతించబోమని ఇప్పటికే బీఆర్‌ఎస్ స్పష్టంచేసిందని పేర్కొన్నారు. సమావేశంలో మాజీ ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, బీఆర్‌ఎస్ నేతలు క్యామ మల్లేశ్, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

# దేశాభివృద్ధి ప్రతి ఒక్కరి లక్ష్యం కావాలి

**పదేళ్ల పాలనలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టం**
**రిఫార్మ్, పర్‌ఫార్మ్, ట్రాన్స్‌ఫార్మ్ ఆధారంగా ముందుకు**
**మౌలిక వసతలు కల్పలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత**
**వికసిత్ భారత్ లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తోంది**
**నీట్, నెట్ పేపర్ లీకేజీపై కొనసాగుతున్న దర్యాప్తు**

:దేశాభివృద్ధి ప్రతి ఒక్కరి లక్ష్యం కావాలని రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ఆకాంక్షించారు..పదేళ్ల పాలనలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టమైందని తెలిపారు. రిఫార్మ్, పర్‌ఫార్మ్, ట్రాన్స్‌ఫార్మ్ ఆధారంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. పెట్టుబడులు, ఉపాధి కల్పనకు ప్రాధాన్య మిచ్చామని తెలిపారు. 18వ లోక్‌సభ తొలి సమావేశాల నాలుగోరోజు ఆమె పార్లమెంట్ ఉభయసభలను ఉద్దేశించి మాట్లాడారు. గత పదేళ్లలో కేంద్రప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించడంతో పాటు.. రానున్న ఐదేళ్లలో ప్రభుత్వ ప్రాధాన్యతలను ఆమె తన ప్రసంగంలో వివరించారు. మొదటగా ఆమె కొత్తగా గెలిచిన ఎంపీలకు శుభాకాంక్షలు తెలిపారు. దేశ ప్రజల విశ్వాసం గెలిచి లోక్‌సభకు ఎన్నికయ్యా రన్నారు. ప్రజల ఆకాంక్షలను ప్రతి సభ్యుడు నెరవేరుస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్య పరిరక్షణ ప్రథమ కర్తవ్యంగా ఎంపీలు పనిచేయాలన్నారు. ప్రజల సుస్థిరతకు పట్టాం కట్టారని.. విశ్వమంతా దేశంలో జరిగిన ఎన్నికలను పరిశీలించిందన్నారు. తమ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ముందుకెళ్తోందన్నారు. అభివృద్ధిలో తమ ప్రభుత్వం పరుగులు పెడుతుందని రాష్ట్రపతి పేర్కొన్నారు. మౌలిక వసతలు కల్పలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తోందన్నారు. వికసిత్ భారత్ లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తోందని.. రైతలు?, మహిళలు, యువత సాధికరత దిశగా ప్రభుత్వం పయనిస్తోందన్నారు. సిఎఎ ప్రకారం శరణార్థులకు ప్రభుత్వం పౌరసత్వం మంజూరు చేయడం ప్రారంభించిందని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని కించపరిచే ప్రతి ప్రయత్నాన్ని ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. దేశ ఖ్యాతిని దిగజార్చేలా ఎవరూ వ్యవహరించకూడదని అన్నారు. గత పదేళ్లలో తమ ప్రభుత్వం ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చిందన్నారు. ప్రస్తుతం మరో కీలక నిర్ణయం తీసుకోబోతున్నామన్నారు. 70 ఏళ్లు పైబడిన వృద్ధులందరికీ ఆయుష్మాన్ భారత్ కింద ఉచిత ఆరోగ్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. గతంలో తీసుకొచ్చిన ఎన్నో సంస్కరణలతో దేశంలో ఎన్నో మార్పులు తీసుకురాగలిగామని చెప్పారు. జీఎస్టీ ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థలో వాణిజ్యం, వ్యాపార కార్యకలాపాలు సులభతరమయ్యాయన్నారు. దేశ ప్రజలు సుస్థిరతకు పట్టం కట్టారని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. ప్రజలు ప్రభుత్వ సుస్థిరత, నిజాయతీని నమ్మారని అన్నారు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందన్నారు. పంటలకు మద్దతు ధరకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. వ్యవస్థలో ఎన్నో మార్పులు తీసుకువచ్చామని.. ప్రజాక్షేమం కోసం విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నామని చెప్పారు. గ్లోబల్ మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటలకు ప్రోత్సాహం అందిస్తున్నామని.. రైతుల సంక్షేమం కోసం అతి పెద్ద నెట్‌వర్క్ ఏర్పాటు చేసినట్లు రాష్ట్రపతి పేర్కొన్నారు. గ్రీన్ ఎనర్జీకి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని, రాబోయే రోజుల్లో అడవుల విస్తరణ ఉంటుందన్నారు. ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. ఆయుష్మాన్ భారత్‌తో దేశ ప్రజల ఆరోగ్యానికి రక్షణ కల్పిస్తున్నామని,



చిన్నరైతులకు పీఎం సమ్మాన్ నిధి ఏర్పాటు చేసినట్లు రాష్ట్రపతి తన ప్రసంగంలో పేర్కొన్నారు. పదేళ్ల పాలనలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టమైందని, పెట్టుబడులు, ఉపాధికల్పనకు అధిక ప్రాధాన్యం ఇచ్చామన్నారు. త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరిస్తుందని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. ప్రభుత్వ విధానాలను ప్రజలు విశ్వసించారని.. ఆర్గానిక్ ఉత్పత్తులకు ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ పెరిగిందని రాష్ట్రపతి తెలిపారు. ప్రపంచవ్యాప్త డిమాండ్ మేరకు భారత్ ఉత్పత్తులు అందిస్తోందన్నారు. ఆరోగ్య రంగంలో భారత్ అగ్రగామిగా ఉందని తెలిపారు. తమ దేశం వేగంగా పురోగతి సాధిస్తోందన్నారు. దేశంలో పేపర్ లీకేజీ ఘటనలపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్పందించారు. నీట్, నెట్ పేపర్ లీకేజీపై ఆమె తన ప్రసంగంలో మాట్లాడుతూ.. దర్యాప్తు కొనసాగుతుందన్నారు. పేపర్ లీకేజీపై నిష్పక్షపాతంగా విచారణ జరుగుతోదంన్నారు. నిందితులపై చర్యలు తప్పవన్నారు. పేపర్ లీకేజీపై సీబీఐ దర్యాప్తునకు ఆదేశించడం ప్రభుత్వ జవాబుదారీతనాన్ని తెలియజేస్తుందన్నారు. అలాగే దేశాన్ని మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్రపతి పేర్కొన్నారు. ఆరు దశాబ్దాల తర్వాత దేశంలో సంపూర్ణ మెజారిటీతో సుస్థిర ప్రభుత్వం ఏర్పడిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వంపై ప్రజలు మూడోసారి విశ్వాసం చూపించారని తెలిపారు. ప్రతి భారతీయుడి ఆకాంక్షలను ఈ ప్రభుత్వం నెరవేర్చగలదని రాష్ట్రపతి తెలిపారు. 18వ లోక్‌సభ అమృత కాలం ప్రారంభ సంవత్సరాల్లో ఏర్పడిందన్నారు. త్వరలోనే ఈ ప్రభుత్వం తొలి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుందని తెలిపారు. ఈ బడ్జెట్ ప్రభుత్వ ఆర్థిక విధానాలను తెలియజేయడంతో పాటు అనేక కీలక నిర్ణయాలు బడ్జెట్‌లో ఉండే అవకాశాలున్నాయనే సంకేతాలను రాష్ట్రపతి తన ప్రసంగం ద్వారా ఇచ్చారు. దాదాపు 64 కోట్ల మంది ఓటర్లు తమ కర్తవ్యాన్ని ఉత్సాహంగా నిర్వర్తించారన్నారు. ఈసారి మహిళలు ఉత్సాహంగా ఓటింగ్‌లో పాల్గొన్నారని తెలిపారు. కశ్మీర్ లోయలో రికార్డు స్థాయిలో ఓటింగ్ నమోదైందని తెలిపారు.
రాష్ట్రపతి ప్రసంగిస్తున్నంత సేపు ప్రధాని మోదీ సహా అధికార సభ్యులు బల్లలు చరిచారు.

# వాళ్లకేమో పదవులు వీళ్లకేమో జైల్లా

విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. ప్రజా పాలనలో విద్యార్థులు, నిరుద్యోగులను ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని విమర్శించారు.ఎన్నికల ముందు నిరుద్యోగులపై కపట ప్రేమ చూపించిన కాంగ్రెస్ పార్టీ.. గద్దెనెక్కిన తర్వాత వారి గుండెల మీద తన్నుతున్నదని విమర్శించారు. రాహుల్ గాంధీని అశోక్‌నగర్‌కు పిలిపించి మరీ హామీ ఇప్పించారని తెలిపారు. రెండు లక్షల ఉద్యోగాలు నింపుతామని రాహుల్ మాట ఇచ్చారని గుర్తుచేశారు. జాబ్ క్యాలెండర్ ఏమైందని నిలదీశారు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షకు ఆంధ్రప్రదేశ్‌లో 1:100 పిలుస్తున్నప్పుడు ఇక్కడ ఎందుకు సాధ్యంకాదని ప్రశ్నించారు. మోతీలాల్ నాయక్ గత ఏడు రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తుంటే కాంగ్రెస్ సర్కారుకి చీమ కుట్టినట్లు కూడా లేదన్నారు. ప్రభుత్వం మొద్దునిద్ర పోతున్నదని విమర్శించారు. ఇది తన ఒక్కడి కాదని, నిరుద్యోగులందరి సమస్య అంటున్నాడని చెప్పారు.గ్రూప్-2, 3 ఉద్యోగాల సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు. జీవో 46 రద్దు చేస్తామని హామీ ఇచ్చి ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. మెగా డీఎస్సీ ఎందుకు వేయడం లేదని, ప్రైమరీ స్కూల్స్‌లో టీచర్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలన్నారు. రూ.4 వేల నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కాగానే నిరుద్యోగుల సమస్యలపై ప్రశ్నిస్తామన్నారు. అసెంబ్లీని స్తంభింపచేస్తామని చెప్పారు. మోతీలాల్‌కు ఏమైనా జరిగితే ప్రభుత్వం బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. సీఎం రేవంత్ రెడ్డి వచ్చి చర్చలు జరపాలన్నారు.

# బీఆర్ఎస్ తప్పులనే కాంగ్రెస్ చేస్తోంది

కేంద్రం కూడా కేవలం బీజేపీ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలకే నిధులిస్తామంటే కాంగ్రెస్ ఏం సమాధానం చెబుతుందని నిలదీశారు. తమ మంచితనాన్ని చేతగాని తనంగా భావించడం సరికాదని సంజయ్ హితవు పలికారు. నిధులీయకుండా అవమానానికి గురిచేస్తే బీఆర్‌ఎస్ పార్టీ ఏమైందో చూసారు. అలాంటి గతి కాంగ్రెస్ పట్టకుండా చూసుకోవాలని చెప్పారు. జనసేన తెలంగాణలో బీజేపీతో కలిసి నడవడానికి సిద్ధంగా ఉన్నామని పవన్ చెబితే అది ఆయన ఆలోచన అని చెప్పారు. తమ ఆలోచనను పార్టీ అధినాయకత్వం అంతా కలిసి ఆలోచిస్తుందన్నారు సంజయ్.ఇక వరల్డ్ కప్ టీ-20లో భారత్ విజయంతో 140 కోట్ల భారతీయులు పులకించిపోయారని చెప్పారు సంజయ్. క్రికెట్ లో భారత్ గెలవాలని అనేక మంది కోరుకున్నారని.. మనదేశీయులు కానివాళ్లు కూడా భారత్ గెలుపు కోసం ప్రార్థించారని వెల్లడించారు. కష్టపడి కప్ సాధించిన భారత బృందానికి బండి సంజయ్ శు భాకాంక్షలు తెలిపారు.

# బి టి పి ఎస్ అగ్ని ప్రమాదంపై అధికారులతో సమీక్షించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క...





ఖమ్మం/ తల్లాడ జూన్ 30 (అక్షరంన్యూస్)

మధిర క్యాంపు కార్యాలయంలో ఈరోజు సాయంత్రం జెన్కో థర్మల్ డైరెక్టర్లు, చీఫ్ ఇంజనీర్లతో అగ్నిప్రమాదంపై సమీక్ష నిర్వహించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

పిడుగుపాటు కారణంగా జరిగిన అగ్ని ప్రమాదంలో వాటిల్లిన నష్టం వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్న డిప్యూటీ సీఎం అగ్నిప్రమాదం వ్యాప్తి చెందకుండా కేవలం ఒక గంటలోనే మంటలను అదుపులోకి తీసుకువచ్చినట్లు డిప్యూటీ సీఎంకు వివరించిన అధికారులు సమీపంలో ఉన్న హెవీ వాటర్ ప్లాంట్ మణుగూరు, పినపాక, అశ్వాపురం ల నుంచి ఫైర్ ఇంజన్లను పిలిపించి మంటలను అదుపులోకి తీసుకువచ్చినట్లు విద్యుత్ అధికారులు డిప్యూటీ సీఎంకు తెలిపారు. భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లో జరిగిన అగ్ని ప్రమాదాన్ని తనిఖీ చేయడానికి సోమవారం

భోపాల్ నుంచి బిహెచ్ఇఎల్ బృందం వస్తున్నట్లు డిప్యూటీ సీఎంకు వెల్లడించిన బిటిపిఎస్ అధికారులు బిహెచ్ఇఎల్ నిపుణులు పరిశీలన అనంతరం అగ్ని ప్రమాదంలో జరిగిన నష్టానికి సంబంధించిన పూర్తి అంచనా రానున్నట్లు డిప్యూటీ సీఎంకు వివరించిన అధికారులు బి టి పి ఎస్ అగ్నిప్రమాదంపై సమగ్ర నివేదిక తయారుచేసి అందించాలని అధికారులను ఆదేశించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ చేయడానికి కావలసిన చర్యలు తీసుకోవాలని జెన్కో థర్మల్ డైరెక్టర్ లక్ష్మయ్య, చీఫ్ ఇంజనీర్ రత్నాకర్, బిచ్చన్నలను డిప్యూటీ సీఎం ఆదేశించారు.

## ఘనంగా ముదిరాజ్ పెద్దమ్మ తల్లి బోనాల జాతర




పెద్దపల్లి టౌన్ జూన్ 30 అక్షరం న్యూస్

పెద్దపల్లి పట్టణంలోని ముదిరాజుల కులస్తుల ఆరాధ్య దేవత పెద్దమ్మ తల్లి బోనాల పండుగను ముదిరాజ్ జిల్లా మత్యశాఖ కార్మిక సహకార సంఘం చైర్మన్ కొలిపాక నర్సయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఆదివారం రోజున ఉదయం నుండి పెద్దపల్లి పట్టణంలోని తెనుగువాడ పెద్దమ్మనగర్ లోని పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు అనంతరం ముదిరాజ్ మహిళలు సాయంత్రం బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు పెద్దమ్మతల్లి జాతరను పురస్కరించుకొని మున్సిపల్ కార్యాలయం తరఫున కమిషనర్ ఆకుల వెంకటేష్ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా మత్స్యశాఖ సహకార సంఘం చైర్మన్ కోలిపాక నర్సయ్య మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఆనవాయితీలో భాగంగా పెద్దమ్మ అమ్మవారి జాతర ఘనంగా నిర్వహించడం జరిగింది తెలిపారు ముదిరాజ్ సంఘం తరఫున పెద్దమ్మ తల్లికి పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగిందన్నారు వర్షాకాలం మొదటగా వచ్చే పండగ ముదిరాజులకు ప్రజలకు మంచి జరగాలని వర్షాకాలం సకాలంలో వర్షాలు పడి పంటలు సమృద్ధిగా పండాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో క్షేమంగా ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉంటూ సంపద కలిగేలా చూడాలని కోరినట్లు తెలిపారు అనంతరం కొలిపాక నర్సయ్యను ముదిరాజ్ కులస్తులు శాలువాతో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కులపెద్దలు కౌన్సిలర్లు వార్డు సభ్యులు మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## చొప్పదండి - గోపాల్ రావ్ పేట, కాట్నపెల్లి - గుమ్లాపూర్ బస్ సౌకర్యంని కల్పించాలి

- **ఆర్టీసీ అధికారులని పై రూట్ లలో బస్ సౌకర్యం ని**
- **కల్పించమని కోరిన ఎంపీపీ చిలుక రవీందర్**
- **చొప్పదండి లో బస్ పాస్ కౌంటర్ ని ఏర్పాటు చేయండి.**



చొప్పదండి కరీంనగర్ జూన్ 30 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో ఆదివారం జరిగిన మండల సర్వ సభ్య సమావేశం లో మండలం లోని కొన్ని గ్రామాలకి బస్ సౌకర్యం ని కల్పించాలని చొప్పదండి ఎంపీపీ చిలుక రవీందర్ ఆర్టీసీ అధికారులను కోరారు.కరీంనగర్ నుంచి గుమ్లాపూర్ - చొప్పదండి వయా రుక్మాపూర్, కాట్నపెల్లి, సాంబయ్యపెల్లి రూట్ లో , అలాగే చొప్పదండి నుండి గోపాల్ రావ్ పేటకి వయా ఆర్నకొండ, రాగంపేట, రెవెల్లి గ రూట్ లలో బస్ సౌకర్యం ని కల్పించాలని ఎంపీపీ చిలుక రవీందర్ ఆర్టీసీ అధికారులని కోరారు. ఈ రూట్ లో బస్ సౌకర్యం ని కలిపించినట్లు అయితే ఆయా గ్రామాల వారికి చొప్పదండి కి, కరీంనగర్ వెళ్లేందుకు ఎంతో ప్రయోజనం గా ఉంటుందని అన్నారు.

అలాగే కొలిమికుంట లో రుక్మాపూర్ రుక్మాపూర్ గురుకుల పాఠశాల కి వెళ్లే రోడ్డు వద్ద ఆర్డినరీ, ఎక్స్ప్రెస్ బస్ ల రిక్వెస్ట్ బస్ స్థాప్ ని ఏర్పాటు చేయాలని కోరారు. ఇక్కడ రిక్వెస్ట్ బస్ స్థాప్ ని ఏర్పాటు చేయటం వలన తెలంగాణా రాష్ట్రం లోని వివిధ జిల్లాల నుంచి రుక్మాపూర్ గురుకుల పాఠశాల కి వచ్చే విద్యార్థులకి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. అంతేకాకుండా చొప్పదండి బస్ స్టేషన్ లో నెలకి అయిదు రోజులు బస్ పాస్ కౌంటర్ ని ఏర్పాటు చేసి కొత్త బస్ పాస్ లని, బస్ పాస్ రెనవల్ లని విద్యార్థుల కి ఇచ్చేలా ఏర్పాటు చేయాలని దీనివలన విద్యార్థులు బస్ పాస్ కోసం, బస్ పాస్ రెనవల్ ల కోసం కరీంనగర్ కి వెళ్లే ఇబ్బంది లేకుండా చొప్పదండి లోనే అవకాశం లభిస్తుంది అని అన్నారు.

## ఎన్నికల్లో పోటీ చేసిన ప్రతి అభ్యర్థి వ్యయ ఖర్చుకు సంబంధించి తుది అకౌంట్స్‌ను వ్యయ పరిశీలకులకు సమర్పించాలి..




ఖమ్మం / తల్లాడ జూన్ 30 (అక్షరంన్యూస్)

ఇటీవలి పార్లమెంట్ సాధారణ ఎన్నికలు-2024 లో ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి పోటీ చేసిన అభ్యర్థులు తుది అకౌంట్స్‌ను వ్యయ పరిశీలకులకు అందజేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ఆదివారం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎన్నికల అధికారి, పార్లమెంట్ సాధారణ ఎన్నికల వ్యయ పరిశీలకులు అరుణ్ ప్రసాత్ కృష్ణస్వామి, శంకర నంద్ మిశ్రా లతో కలిసి, ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి పోటీ చేసిన అభ్యర్థుల ఎన్నికల ఖర్చుపై వివిధ పార్టీల అభ్యర్థులు, ఏజెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో చివరి అడుగు ఉందని, ఎన్నికల్లో పోటీ చేసిన ప్రతి అభ్యర్థి వ్యయ ఖర్చుకు సంబంధించి తుది అకౌంట్స్‌ను వ్యయ పరిశీలకులకు సమర్పించాల్సి ఉందన్నారు. అభ్యర్థి వ్యయ ఖర్చుకు సంబంధించి రికన్ సైల్ చేసి, ధృవీకరణకు గాను వ్యయ పరిశీలకులు జిల్లాకు వచ్చారని, వ్యయానికి సంబంధించి అన్ని ధృవీకరణలు, నివేదికలను వెంటనే సమర్పించాలన్నారు. షెడ్యూల్ 1 నుండి 11 లో అభ్యర్థి ఎన్నికల ఖర్చు వివరాలు సమర్పించాలన్నారు. పార్ట్ %×% నుండి పార్ట్ %×××% సమర్పించాలన్నారు. అఫిడవిట్, 20 వేలకు మించకుండా జరిగిన నగదు లావాదేవీలు, బ్యాంకు ఖాతా నివేదిక సమర్పించాలన్నారు. అందరు అభ్యర్థులు అకౌంట్స్ పరిశీలన పూర్తి చేసుకోవాలని, ఏవైనా సందేహాలు ఉంటే నివత్తి చేసుకోవాలన్నారు.



ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, బిడిఆర్డీవో సన్యాసయ్య, డిసిఓ ఖుర్షీద్, ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పోటీ అభ్యర్థులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా ఏక్ పేడ్ మా కే నామ్ కార్యక్రమం



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జూన్ -30(అక్షరం న్యూస్ )

డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ గ బలిదాన్ దివస్ సందర్భంగా దేశ వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ పర్యావరణహితం లక్ష్యంగా అమ్మ పేరుతో మొక్కలు నాటేలా గొప్ప కార్యక్రమానికి ఇచ్చిన పిలుపులో భాగంగా ముస్తాబాద్ బీజేపీ మండల అధ్యక్షుడు మేరుగు ఆంజగౌడ్ వారి అమ్మతో కలిసి ఇంటి ఆవరణలో మొక్క నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనసంఘ్ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్యామ ప్రసాద్ ముఖర్జీ జీవిత విశేషాలు, కశ్మీర్ కోసం వారు చేసి బలిదానం, దేశం కోసం త్యాగం చేసిన ముఖర్జీ సేవలను స్మరించుకునేలా కార్యక్రమం కు పిలుపు ఇచ్చిందని తెలిపారు

నరేంద్ర మోదీ ప్రభుత్వం 2019లో ఆర్టికల్ 370 ను తొలగించి జమ్మూ కాశ్మీర్‌ను భారతదేశంలో కలపడం ద్వారా దేశాన్ని ఒక బలమైన%ొ% ఐక్య దేశంగా చూడాలనే డాక్టర్ ముఖర్జీ కలను సాకారం చేశారన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో తలపెట్టిన అమ్మ కోసం ఒక మొక్క నాటుదాం కార్యక్రమం లో మొక్కలునాటి వాటిని సంరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయలని కోరారు

## విధులకు ఆటంకం కలిగిస్తూ దాడికి పాల్పడ్డ నిందితుడు అరెస్ట్..రిమండ్ కు తరలింపు

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జూన్ -30(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండలం నామపూర్ తండాకు చెందిన భూక్య గురు బాబు జూన్ 25 వ తేదీన రామ లక్ష్మణ పల్లి మానేరు వాగు నుండి అక్రమ ఇసుక ను అతని డ్రైవర్ ప్రశాంత్ తరలిస్తున్న నేపథ్యంలో నామపూర్ గ్రామ శివారులో పోలీసులు పట్టుకోవడంతో బాబు అక్కడికి వచ్చి తన ట్రాక్టర్ పై ఉన్న డ్రైవర్ ని దించి విధుల్లో ఉన్న సత్యనారాయణ గాయపరిచి బాబు తన డ్రైవర్ ను కారులో ఎక్కించుకొని పారిపోయాడని తెలిపారు,బాబుపై కేసు నమోదు చేసి, దర్యాప్తులో భాగంగా ఆదివారం మధ్యాహ్నం నామపూర్ గ్రామ శివారులో ముస్తాబాద్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది అని తెలిపారు.

నిందుతునిపై గతం లో అనేక కేసులు నమోదయాయని,ముస్తాబాద్ పోలీస్ స్టేషన్లలో 14 కేసులు, తంగలపల్లి పోలీస్ స్టేషన్ లో 02 కేసులు ,వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ లో 01, గంభీరావుపేట్ పోలీస్ స్టేషన్ లో 01, సిద్దిపేట జిల్లా దుబ్బాక పోలీస్ స్టేషన్ లలో 03 కేసులతో పాటుగా ఒక మర్డర్ కేసులో రౌడీ షీట్ ఓపెన్ చేయడం జరిగింది అని తెలిపారుఎంతటి వారైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగించిన, పోలీసు వారి విధుల పట్ల అడ్డు వచ్చినా ఉపేక్షించేది లేదని, పోలీస్ వారికి సహకరించాలని ఎస్పి అఖిల్ మహజన్ పేర్కొన్నారు

## వినియోగదారుడిపై పెట్రోల్ బంకు యజమానుల దాడి

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), జూన్ 30: ట్రాక్టర్ లో డిజీల్ పోసుకొని రూ.500 నోటు ఇవ్వగా ఆ నోటు చెల్లదని వినియోగదారుడుకి బంకు యజమానికి మధ్య జరిగిన వివాదంలో పెట్రోల్ బంకు యజమానులైన తండ్రి కోడుకులు సదరు వినియోగదారుడిపై చేయి చేసుకొని దాడి చేసిన సంఘటన మండల కేంద్రంలోని హన్మకొండ-హైదరాబాద్ జాతీయ రహదారి పక్కన ఉన్న హెచ్పి పెట్రోల్ బంకులో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు కథనం ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన గండికోట శేఖర్ తన ట్రాక్టర్ లో డిజీల్ పోసుకునేందుకు పెట్రోల్ బంకుకు వచ్చి రూ.470 డిజీల్ పోసుకోని రూ.500 నోటు ఇచ్చాడు. డిజీల్ డబ్బులు పోను మిగతా రూ.30 ఇవ్వాలని శేఖర్ అడుగగా, నువ్వు ఇచ్చిన రూ.500 నోటుకు అయిల్ మరక అంటిందని, ఆ నోటు చెల్లదని బంకు సిబ్బంది రూ.30 ఇచ్చేందుకు నిరాకరించారు. దీంతో బంకు సిబ్బంది, శేఖర్ మధ్య వాగ్వివాదం జరిగింది. బంకు సమీపంలో ఉన్న బంకు యజమాని నర్సయ్య, అతని కుమారుడు చెల్లని నోటు ఇచ్చి గొడవకు దిగుతావా అని శేఖర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బంకు యజమాని నర్సయ్య, శేఖర్ మధ్య గొడవ తీవ్ర స్థాయికి చేరుకోవడంతో, బంకు యజమాని నర్సయ్య, అతని కుమారుడు శేఖర్ పై చేయి చేసుకొని దాడి చేశారు. భాదితుడు శేఖర్ ఫిర్యాదు మేరకు బంకు యజమాను లైన తండ్రి కొడుకులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై డి నరేష్ తెలిపారు

## ప్రజలు మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు : కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జూన్ 30/ అక్షరం న్యూస్ : ప్రజలు ప్రధాని మోడీ నాయకత్వాన్నే కోరుకుంటున్నారంటే ఆయన చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను నచ్చడమేనని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. 111 వ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని ఆదివారం ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం నిర్వహించారు. అందులో భాగంగా తోకల శ్రీనివాస్‌రెడ్డి కార్యాలయంలో మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి ప్రతి ఇంటికి తీసుకువెళ్ళి ప్రతి ఒక్కరికీ లబ్ది చేకూరే విధంగా ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఆడికే జనార్ధన్, రావుల భాస్కర్, ఎన్ను శ్రీనివాస్ రెడ్డి, మధుసూధన్ రెడ్డి, బబ్లూ, పోపట్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు ఉచిత మెగా శిభిరాలను సద్వినియోగించుకోవాలి : మైలారం నాగపూర్ణ శ్రీనివాస్

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జూన్ 30/ అక్షరం న్యూస్ : ప్రజలు ఉచిత మెగా క్యాంపు శిభిరాలను సద్వినియోగించుకోవాలని నార్సింగి మున్సిపాలిటీ మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మంచిరేవుల వార్డు కార్యాలయంలో పంజాగుట్ట శ్రీ సాయి బాబా స్పెషలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ మాట్లాడుతూ ప్రజలు ఉచిత మెగా శిభిరాలలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. అనారోగ్య సమస్యలు తలెత్తితే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లంకల పద్మ వీరా రెడ్డి, డాక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.



## జులై 7 న బుద్వేల్ పోచమ్మ దేవాలయం నూతన కమిటీ ఎన్నిక



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జూన్ 30/ అక్షరం న్యూస్ : బుద్వేల్ గ్రామంలోని పోచమ్మ దేవాలయం నూతన కమిటీని ఎన్నుకునేందుకు గ్రామస్తులంతా ఏకగ్రీవంగా ఆమోదించారు. దేవాలయ ఆవరణలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో గ్రామస్తులు పాల్గొని నూతన కమిటీని జూలై నెల ఏడవ తేదీన ఉదయం తొమ్మిదిన్నర గంటలకు దేవాలయం ఆవరణలో ఎన్నుకోనున్నట్టు వెల్లడించారు. దేవాలయ అభివృద్ధిపై ఈ సందర్భంగా చర్చించారు. రాబోయే బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఇందులో భాగంగా నూతన కమిటీని ఎన్నుకుంటున్నట్లు తెలిపారు.

## మణికొండ మున్సిపాలిటీలో అధికారుల నిర్లక్ష్యంతో కుంగిపోయిన రోడ్డు

**కాంట్రాక్టర్ల కక్కుర్తికి ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు**





రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జూన్ 30/ అక్షరం న్యూస్ : మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మీ నగర్ కాల నీలో కృంగిపోయి ఉన్న రోడ్డు ప్రయాణికులకు ఇబ్బంది కరంగా మారిందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. కాంట్రాక్టర్ కాసుల కక్కుర్తి, అధికారుల నిర్లక్ష్యం వెరసి ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. పర్యవేక్షణ లోపంతో స్థానికంగా ఏర్పాటు చేసిన నూతన రోడ్డు కుంగిపోయింది. దీంతో రోడ్లు పగుళ్లు వచ్చి ప్రయాణాలు సాగించలేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రుళ్లు ఎక్కడ కింద పడుతామోనని ఆందోళన చెందుతున్నారు. నాణ్యత పాటించకపోవడమే కాకుండా క్యూరింగ్ పనులు సైతం నిర్వహించలేదు. ప్రధానంగా మణికొండ బీరప్ప టెంపుల్ రోడ్డు ఒక్కరోజు కూడా క్యూరింగ్ చేయలేదని ప్రజలు తెలుపుతున్నారు. లక్ష్మీ నగర్ మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ఇంటి పక్కన రోడ్డు కృంగిపోయి ప్రయాణికులకు చాలా ఇబ్బందికరంగా మారిందని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. పట్టించుకోవాల్సిన ఏ ఒక్కరూ తమకేమి పట్టిందిలే అన్న చందంగా వ్యవహరిస్తున్నారు. మరి బిల్లులు ఎట్లా విడుదల చేస్తారో మున్సిపల్ అధికారులకు తెలియాలని స్థానికులు ఎద్దేవా చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

## సానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి : కమిషనర్ శరత్‌చంద్ర



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జూన్ 30/ అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో సానిటేషన్‌పై ప్రత్యేకంగా దృష్టి సారించడం జరుగుతుందని కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర అన్నారు. కార్పోరేషన్ పరిధిలోని కేంద్రీయ విహార్ నుంచి గంధంగూడ రోడ్డుపై జరుగు స్వీపింగ్ పనులను కార్పోరేషన్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు సానిటేషన్‌కు సహకరించాలని అన్నారు. రోడ్లకు ఇరువైపులా చెత్తను వేస్తున్నారని, ఆటో కార్మికులకు చెత్తను అందించాలని కోరారు. రోడ్లపై చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ నరేష్, శానిటరీ జవాన్లు రామాంజులు, నవీన్, సుభాష్, యాదగిరి, శ్రీనివాస్ స్వీపర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సతీమణి రూపాదేవి సంతాప సభ



కాట్నపెల్లి ఎంపీటీసీ కట్టేకోల తార - లక్షణ్ ఆధ్వర్యంలో వంద మందికి అన్నదానం

చొప్పదండి/ కరీంనగర్,జూన్ 30 (అక్షరం న్యూస్ )

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సతీమణి రూపాదేవి అకాల మరణం చెందడంతో చొప్పదండి మండల కాట్నపల్లి ఎంపీటీసీ కట్టేకోల తారా - లక్ష్మణ్ ఆద్వర్యంలో పట్టణంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో రూపాదేవి సంతాప సభ కార్యక్రమం నిర్వహించారు. రూపాదేవి చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం 100 మందికి అన్నదాన కార్యక్రమం ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు సంబోజీ సునీల్, టౌన్ వైస్ ప్రెసిడెంట్ నీట్టు వేణు, కౌన్సిలర్ దండకిష్ణ కొత్తపల్లి నవీన్ , మాచర్ల దేవేందర్, అంబెద్కర్ సంఘం మండల, టౌన్ అధ్యక్షుడు కదారి గంగరాజు, పెదెల్లి శ్రీనివాస్, ప్రభాకర్, అనిల్, సతీష్, గుణ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా తక్షణం విడుదల చేయాలి

**ఎంపీపీ చిలుక రవీందర్.**




చొప్పదండి /కరీంనగర్,జూన్ 30 (అక్షరం న్యూస్ )

వ్యవసాయ సీజన్ ప్రారంభమై పనులు ముమ్మరంగా నడుస్తున్నందున రైతు భరోసా నిధులు తక్షిణం విడుదల చేయాలని ఎంపీపీ చిలుక రవీందర్ విజ్ఞప్తి చేశారు.

చొప్పదండి మండల పరిషత్ కార్యాలయంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సమావేశ మందిరంలో జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ పనులు ప్రారంభమై రైతులు పెట్టుబడులకు ఇబ్బందులు పడుతున్నందున రైతు భరోసా విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పీఎం కిసాన్ ఈ కేవైసీ సంపూర్ణంగా చేయించాలని, రైతు బీమా 100 శాతం లక్ష్యాన్ని చేరుకోవడానికి ప్రజాప్రతినిధుల సహకారాన్ని అవసరమైతే తీసుకోవాలని వ్యవసాయ అధికారులను ఎంపీటీసీ ఫారం అధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి కోరారు.ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలలో డాక్టర్లు నియమిత సమయం ప్రకారం ఉండేలా చూడాలని రాగంపేట ఎంపీటీసీ సభ్యుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి తో పాటు పలువురు సభ్యులు డిమాండ్ చేశారు.

రాగంపేట శివారులో నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని, రాగంపేట,రేవెల్లె ఫీడర్లు సబ్‌స్టేషన్ నుంచి దూరంగా ఉన్నందున విద్యుత్ సరఫరాయాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అందుచేత సబ్‌స్టేషన్ మంజూరికి చర్యలు తీసుకున్నట్లయితే స్థలం చూపించడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు.

రాగంపేట గ్రామానికి చెందిన ఇంకుడు గుంతల లబ్ధిదారులకు బిల్లులు చెల్లించాలని అదేవిధంగా పెండింగ్లో ఉన్న ఐ.హెచ్. హెచ్.ఎల్ బిల్లులు వచ్చే విధంగా చూడాలని రాగంపేట ఎంపీటీసీ సభ్యుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి,చాకుంట ఎంపీటీసీ సభ్యురాలు గోపు మంగమ్మ ప్రశ్నించారు.

చాకుంటా

వైకుంఠధామానికి విద్యుత్ శాఖకు డెవలప్మెంట్ చార్జీలు చెల్లించినప్పటికీ ట్రాన్స్ఫార్మర్ బిగించి విద్యుత్ సరఫరా ఎందుకు చేయడం లేదని చాకుంట ఎంపీటీసీ సభ్యురాలు గోపు మంగమ్మ ప్రశ్నించారు.

రుక్మాపూర్ గ్రామంలో రైతులు పొలాలకు వెళ్లే రోడ్డును ఉపాధి హామీ అధికారులు అభివృద్ధి చేయకపోవడం పట్ల ఎంపీపీ చిలక రవీందర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్నకొండ -గోపాలరావుపేట రోడ్డుకు నిధులు మంజూరైనప్పటికి కాంట్రాక్టర్ ఎందుకు పనులు ప్రారంభించడం లేదని 15 రోజుల్లో పనులు ప్రారంభించక పోతే ఆందోళన కార్యక్రమాలు తప్పవని రాగంపేట ఎంపీటీసీ సభ్యులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి హెచ్చరించారు.

అనంతరం ఎంపీడీవో ఆఫీసు అధికారులు సిబ్బంది ఇదే చిట్టచివరిసర్వసభ్య సమావేశం అయినందున మండల పరిషత్ అధ్యక్షునికి,ఎంపీటీసీ సభ్యులక సన్మానించి జ్ఞాపికలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి వేణుగోపాలరావు తహసిల్దార్ జక్కని నరేందర్

ఎంపీటీసీ సభ్యులు గొల్ల సునంద,తోట కోటేష్ కూకట్ల తిరుపతి కట్టెకోల తార,ఎంపీ ఓ రాజగోపాల్ రెడ్డి కార్యాలయ సూపర్డెంట్ శ్రావణ్ కుమార్ రావు,

పంచాయతీరాజ్ ఏఈ సముద్రాల విజయసారథి,వ్యవసాయ అధికారి వంశీకృష్ణ,విద్యుత్ నీటిపారుదల ఉపాధి హామీ, ఐకెపి సహాయ ప్రాజెక్టు అధికారి నర్మద, ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి, మండల విద్యాధికారి వేణు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సాక్షిగా కార్పొరేటర్ల పై దాడి

- **బీజేఎంసీ వన మహోత్సవం రాసాభాసగా ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్న మేయర్, మాజీ మయర్ వర్గాలు**
- **కులం పేరుతో దూషించారు. : తలారి చంద్రశేఖర్**
- **మాజీ మేయర్ మహేందర్ గౌడ్ నాపైన దాడి చేశారు. : కార్పొరేటర్ తలారి చెంద్రశేఖర్**
- **అవిశ్వాసం కి మద్దతు ఇచ్చినందుకే కార్పొరేటర్ల పైన దాడి చేశారు. మేయర్ లతాప్ ప్రేమ్ గౌడ్**





రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జూన్ 30/ అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వన మహోత్సవంలో రసాభాసాగా మారింది. మేయర్, మాజీ మేయర్ల వర్గీయులు ఒకరిపై ఒకరు దాడులు చేసుకొని షాక్ ఇచ్చారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ సమక్షంలోనే ఇంత జరిగినా ఎవరిని నియంత్రించలేకపోయారు. దాడులు ప్రతిదాడులతో చివరకు రాజేంద్రనగర్ పోలీసుస్టేషన్‌కు పంచాయతీ చేరింది. వివరాల ప్రకారం.. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించేందుకు హాజరైన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సమక్షంలో మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్ ప్రస్తుత మేయర్ లత ప్రేమ్ గౌడ్ ను ఉద్దేశించి దురుసుగా ప్రవర్తించడంతో వివాదం మొదలైంది. మాట మాట పెరిగి ఇరు వర్గీయులు దాడులు చేసుకున్నారు. మాజీ మేయర్ అనుచరులు ప్రస్తుత మేయర్, వర్గీయులపై దాడికి తెగబడ్డారు. ప్రస్తుత మేయర్ తో అసభ్య ప్రవర్తన చేయడంతో అడ్డుకునేందుకు ప్రయత్నించిన కార్పొరేటర్లపై మాజీ మేయర్ వర్గీయులు పిడి గుద్దులతో ప్రతాపం చూపించారు. ఒకటవ వార్డు కార్పొరేటర్ చంద్రశేఖర్ చొక్కా చింపి కులం పేరుతో దూషించి బూతులు తిట్టారు. అంతేకాకుండా ఐదవ వార్డ్ కార్పొరేటర్ శ్రీనాథ్ రెడ్డి తో పాటు పలువురిపై దాడి చేశారు. దీంతో మేయర్ వర్గం రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

## ప్రకృతి నియమాలను ఆచరించాలి...

**ప్రజా కవి జయరాజు...**




మహబూబాబాద్ /గార్ల /జూన్ 30/అక్షరం న్యూస్...

భూమి గాలి నీరు అగ్ని ఆకాశం తో ఏర్పడిన ప్రకృతి నియమాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని ప్రజా కవి జయరాజు అన్నారు.సీనియర్ జర్నలిస్ట్ నాగబెల్లి జితేందర్ సామ్రాట్, తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర నాయకులు దురుసోజు రమేష్ ల అధ్యక్షతన జరిగిన విశ్వ సమాజం ఆవిర్భావ సభలో ప్రజా కవి జయరాజు విశ్వ సమాజం లక్ష ప్రకటనను ఆవిష్కరించారు. ప్రముఖ కవి విమర్శకులు గుంటూరు లక్ష్మీ నరసయ్య ప్రధాన వక్తగా పాల్గొని విశ్వ సమాజం జీవన సరళి(నియమావళి)ని ఆవిష్కరించారు. ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ విశ్వ సమాజం అవగాహన పత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం ముఖ్య అతిధి జయరాజు మాట్లాడుతూ, ప్రకృతిని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు విశ్వ సమాజం ఆవిర్భావం ద్వారా ప్రకృతి ప్రకృతి ఆధారిత మానవ జీవన విధానాన్ని ముందుకు తీసుకపోవాలని విశ్వ సమాజానికి సూచించారు. ప్రకృతి వనరుల విధ్వంసానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమానికి విశ్వ సమాజం శ్రీకారం చుట్టాలని కోరారు. ప్రధానోత్తగా పాల్గొన్న కవి విమర్శకులు గుంటూరు లక్ష్మీ నరసయ్య మాట్లాడుతూ భౌతిక వాద తత్వాన్ని గాలి నీరు భూమి అగ్ని ఆకాశం వంటి ప్రకృతి అంశాలకు అన్వయించి ప్రజలకు వివరించడానికి ఏర్పడుతున్న విశ్వ సమాజాన్ని అభినందించారు విశ్వ సమాజం ద్వారా భౌతిక వాదం, శాస్త్రీయ దృక్పథం ప్రజాస్వామిక విలువలతో ప్రకృతి ఆధారంగా మానవ సంస్కృతి నిర్మాణానికి కోల్పోవడం నేటి సమాజానికి అత్యంత అవసరమని అన్నారు మారుతున్న భౌతిక పరిస్థితులను నిరంతరం అధ్యయనం చేయడం ద్వారా సమాజాన్ని చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు. విశ్వ సమాజం వ్యవస్థాపకులు విశ్వ జంపాల మాట్లాడుతూ అమానవీయమైన మానవ జీవన సంస్కృతి నాగరికతలను గాలి నీరు భూమి అగ్ని ఆకాశాలను, వాటి ద్వారా ఏర్పడిన ప్రకృతిని ఆధారంగా చేసుకొని మానవీయ సంస్కృతిని నిర్మించడానికే విశ్వ సమాజాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. విశ్వ సమాజం లక్ష్య ప్రకటన జీవన సరళి అవగాహన పత్రాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించే విధంగా చర్చించి సమావేశంలో రూపొందించామన్నారు సమాజంలోని ప్రతి ఒక్కరు విశ్వ సమాజం అవగాహనలో ఆచరణలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు . నూతన ఆలోచన విధానాలతో మానవ నాగరికత సంస్కృతులను నిర్మించడానికి విశ్వ సమాజం కృషి చేస్తుందన్నారు.విశ్వ సమాజం లక్ష్య ప్రకటన, జీవన సరళి (నియమావళి) , అవగాహన పత్రాన్ని మొదటి తిర్మాణంగా, భూమి గాలి నీరు అగ్ని ఆకాశాలను పంచ భూతల పేరుతో కాకుండా జీవ కారకాలు అనే పేరుతో పిలువాలని ఈ సభలో తీర్మానించి ఆమోదించారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ, తెలంగాణ సామాజిక



ఉద్యమకారులు గురజాల రవీందర్, విశ్వ సమాజం నాయకులు బాజ సైదులు, టీపీఎఫ్ కో కన్వీనర్ బి రమాదేవి, అసిస్టెంట్ ప్రొఫెసర్ సతీష్ బైరెడ్డి, ప్రముఖ సైకియాట్రిస్ట్ డాక్టర్ బి జగదీష్ బాబు ఎన్ఐటి వరంగల్ ప్రొఫెసర్ వి రమణ, బీసీ ఉద్యమ నాయకులు సాయిని నరేందర్, పటేల్ వనజ, సీనియర్ జర్నలిస్టు చిర్ర రవి, విశ్వ సమాజం నిర్వాహకులు కూతురు సత్యనారాయణ, అంకేశ్వర ఐలయ్య, భూక్య సత్యనారాయణ, ఎడ్ల కొమురయ్య, లింగంపల్లి దయానంద్, విజయ్ దేవి రెడ్డి, పగిడి పాల వెంకటరావు, జంగం వేణు, జన్నారపు మురళీ తారక రామారావు, గోసు వెంకటేశ్వర్లు, సురేందర్, చాగంటి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిఖని ఆర్టీసీ డిపో వద్ద రామగుండం ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ గారికి సమస్యల పైన వినతి పత్రం



జ్యోతి నగర్ జూన్ 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ గోదావరిఖని ఆర్టీసీ డిపోలో అనేక సమస్యలు పేరుకుపోతున్నాయని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ కు ఆర్టీసీ కార్మికుల వినతిపత్రం సమర్పించారు.. డిపోలో జరుగుతున్నటువంటి టిఆర్ఎస్ పాలన అరాచకాలు,మహిళా ఉద్యోగులు మరియు డ్రైవర్లు,కండక్టర్ల పైన పని ఒత్తిడి తోపాటు పలు సమస్యలను రామగుండం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన ఆర్టీసీ ఉద్యోగులు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఉన్నత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఆర్టీసీ ఉద్యోగులకు నేనున్నానంటూ భరోసా కల్పించిన రామగుండం ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కార్మికులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

## సింగరేణి విశ్రాంత కార్మికులకు క్లబ్ ల ఉచితంగా అవకాశం ఇవ్వండి ....ఎమ్మెల్యే

జ్యోతి నగర్ జూన్ 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ సింగరేణి విశ్రాంత కార్మికులకు గోదావరిఖని సింగరేణి క్లబ్ ల ఉచితంగా అవకాశం ఇవ్వాలని ఆర్జీవన్ అధికారులతో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ ఆదివారం కోరారు. క్యారమ్స్ క్రీడాకారులు మక్కాన్సింగ్ కు వినతి పత్రం సమర్పించగా ఆయన వెంటనే స్పందించి సింగరేణి హెచ్ఆర్ అధికారులతో మాట్లాడారు. నిన్న మొన్నటి వరకు సింగరేణిలో పనిచేసిన కార్మికులు రిటైర్ కాగానే వారి నుంచి నెలకు 300 రూపాయలు వసూలు చేయడం సరైనది కాదని అన్నారు. వారి నుంచి ఎలాంటి రుసుము తీసుకోకుండా అవకాశం కల్పించాలని అదేవిధంగా కొత్త క్యారం బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. సింగరేణి విశ్రాంత కార్మికులకు అన్ని క్రీడల్లో పాల్గొనే అవకాశం ఇవ్వాలని అవసరమైతే తాను సింగరేణి సి ఎం డి తో మాట్లాడుతానని అన్నారు.

## వాడ బలిజ సేవా సంఘం అధ్యక్షుడికి ఘన సన్మానం



ములుగు/నూగూరు వెంకటాపురం/జూన్ 30/ అక్షరం న్యూస్:-

మండల పరిధిలోని వి ఆర్ కె పురం గ్రామానికి చెందిన దర్ర దామోదర్ తెలంగాణ వాడబ లిజ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన సంద ర్భంగా స్వగ్రామంలోని కులస్తులు దామోదర్ ను ఆదివారం ఘనంగా సన్మా నించారు.ఆయనను శాలువతో సత్కరించి మిఠాయిలు పంచారు. దామోదర్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నిక కావడం మేమంతా గర్వించదగ్గ విషయమని వాడ బలిజ కులస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా దామోదర్ మాట్లాడుతూ..రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వాడ బలిజ కుల పెద్దలు నాపై నమ్మకంతో గురుతర బాధ్యతను అప్పగించారని అన్నారు. వారి నమ్మకాన్ని వమ్ము కాకుండా కులస్తుల అభివృద్ధి కొరకు పాటుపడతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కుల పెద్దలు వాదం నరసింహా రావు,సనుగొండ వెంకన్న,కొప్పుల మల్లయ్య, పోతురాజు,మల్లికార్జున్,రమేష్, వేణు,దినేష్, సూర్యం,శేఖర్,సారయ్య,నరేష్,యువకులు పాల్గొన్నారు.

## లారీ భీభత్సం సృష్టించడంతో పలువురికి గాయాలు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జూన్ 30/ అక్షరం న్యూస్ : అదుపు తప్పి ఓ లారీ ఓ షాపును ఢీకొట్టింది. ఈ ఘటనలో ఓ ఐస్ క్రీం షాపులో గోడ కూలి ఓ విద్యుత్ స్తంభంపై పడటంతో అక్కడే ఉన్న ఓ కార్, ఆటోలపై పడింది. ఈ ఘటనలో ప్రాణనష్టం తప్పినా పలువురు గాయాలకు గురయ్యారు. ఈ సంఘటన రాజేంద్రనగర్ పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మైలార్దేవ్పల్లి డివిజన్ పరిధిలోని ఉరంగడ్డ చౌరస్తా వద్ద ఒక లారీ అదుపు తప్పి అక్కడే ఉన్న ఐస్క్రీమ్ పార్లర్ షాపును ఢీకొట్టింది. ఐస్క్రీమ్ షాప్ గోడా కూలీ అక్కడే ఉన్న విద్యుత్ స్తంభంపై పడింది. దీంతో విద్యుత్ పోల్ అక్కడే ఉన్న ఓ కార్, ఆటోలపై పడటంతో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని గాయాలైన వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# రాష్ట్ర సమగ్ర అభివృద్ధి ప్రజా ప్రభుత్వ లక్ష్యం..










- సంపద సృష్టిస్తాం సంపదను ప్రజలకు పంచుతాం..
- మహిళలను మహారాణులుగా తీర్చిదిద్దడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం..
- ఖమ్మంలో స్తంభాద్రి ఆసుపత్రిని ప్రారంభించిన డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క
- మధిర నియోజకవర్గంలోని చింతకాని,
- మధిరలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన..

ఖమ్మం/తల్లాడ జూన్ 30 (అక్షరంన్యూస్)

రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు ఆదివారం ఖమ్మం పట్టణంలో

ప్రైవేట్ ఆసుపత్రిని ప్రారంభించిన అనంతరం మధిర నియోజకవర్గంలోని చింతకాని, మధిర మండలంలోని పలు గ్రామాల్లో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి డిప్యూటీ సీఎం మాట్లాడారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన గ్యారెంటీలను తమ ప్రభుత్వం అమలు చేస్తుందని వివరించారు. రాష్ట్ర సంపద రాష్ట్ర ప్రజలకు చెందాలని తమ ప్రభుత్వం ఈ గ్యారెంటీలనం తీసుకువచ్చింది అన్నారు. గత దశాబ్ద పాలనలో అప్పుల పాలైన తెలంగాణను ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కిస్తున్నామని చెప్పారు. సంపదను

సృష్టించి, సృష్టించిన సంపదను ప్రజలకు పంచుతామన్నారు. ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వంలో మహిళలను మహారాణులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఇందిరమ్మ ప్రభుత్వం ముందుకు పోతుందని చెప్పారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించామన్నారు. ఆర్థికంగా ఎదగడానికి క్యాంటీన్ల నిర్వహణ బాధ్యతను అప్పగించామన్నారు. తెలంగాణలోని అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేయబోతున్న మీ సేవ సెంటర్ల నిర్వహణ కూడా మహిళలకు అప్ప చెప్తామని చెప్పారు. మహిళలు ఆర్థిక స్వావలంబన కొరకై తమ ప్రభుత్వం మహిళ స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహిస్తుందని వివరించారు.ఆసుపత్రి ప్రారంభం, అభివృద్ధి పనులకు శంకుస్థాపన..హైద్రాబాద్ ప్రజాభవన్ నుంచి ఉదయం 7గంటలకు రోడ్డు మార్గాన ఖమ్మంకు చేరుకున్న డిప్యూటి సీఎం భట్టి విక్రమార్కకు జిల్లా అధికార యంత్రాగం, పార్టీ జిల్లా నాయకులు, శ్రేణులు స్వాగతం పలికారు. ఉదయం 11గంటలకు ఆర్సిఎం చర్చ్ ఎదురుగా స్థంబాద్రి హస్పిటల్ను మంత్రులు తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ప్రారంభించారు. ఆసుపత్రి మూడవ అంతస్తులో క్యాత్ ల్యాబ్ ను డిప్యూటీ సీఎం ప్రారంభించారు. ఆక్కడి నుంచి చింతకాని మండలం గాంధినగర్ కు చేరుకొని రూ.175లక్షలతో గాంధినగర్ నుంచి బొప్పారం వరకు రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఆ తరువాత మధిర మండలం వంగవీడు గ్రామానికి చేరుకొని రూ. 30 కోట్లతో బోనకల్లు- అల్లపాడు- వంగవీడు గ్రామాల వరకు బిటి రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. చిలుకూరు గ్రామంలోని శివాలయం వద్ద రూ.70 లక్షలతో బిటి రోడ్డు నిర్మాణ పనులకు, రూ.285 లక్షలతో చిలుకూరు నుంచి దొడ్డదేవరపాడు బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మధిర మండలం మర్లపాడు గ్రామానికి చేరుకొని. రూ.275 లక్షలతో మర్లపాడు నుంచి పెనుగొలను-సిద్దినేని గూడెం వరకు బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్తాపన చేశారు. ఆ తరువాత మాటూరు గ్రామానికి చేరుకొని రూ.500 లక్షలతో మాటూరు నుంచి ముస్లీం కాలనీ బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఆనంతరం స్థానిక నాయకులు ఏర్పాటు చేసిన కార్యాక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దారి పొడవున ఆయా గ్రామాల ప్రజలు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కు ఘనంగా స్వాగతం పలికారు.









# రాజ్ భవన్ ముట్టడిని జయప్రదం చేయండి...

ఐక్య విద్యార్థి యువజన సంఘాల నాయకులు పిలుపు...

మహబూబాబాద్/గార్ల /జూన్ 30/అక్షరం న్యూస్...

మే 5న నిర్వహించిన నీట్ పరీక్ష పత్రాల లీకేజీ కి పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలని పరీక్ష ఫలితాలను రద్దుచేసి తిరిగి నిర్వహించాలని ఐక్య విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో గత కొన్ని రోజుల ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్న కనీసం స్పందించకుండా నిర్లక్ష్యం వహిస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరి కి నిరసనగా ఐక్య విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పి.డి.ఎస్.యూ, ఏఐఎస్ఎఫ్, ఎన్ఏస్ యూఐ, విజేఎస్, ఏఐవైఎఫ్ ఐక్య విద్యార్థి సంఘాలు యువజన సంఘాల నాయకులు తెలిపారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక సిపిఐ వీర భవనంలో ఆదివారం పిడిఎస్యు, ఏఐఎస్ఎఫ్, ఎన్ ఎస్ యూ ఐ, విజేఎస్ , ఏఐవైఎఫ్ ఐక్య విద్యార్థి, యువజన సంఘాల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్, ఏఐఎస్ఎఫ్, జిల్లా కార్యదర్శి వెలుగు శ్రావణ్, విజేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇరుగు మనోజ్ కుమార్, ఎన్ఎస్ యూఐ పట్టణ అధ్యక్షులు బల్లెం చంటి మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం మూలంగా 24 లక్షల మంది విద్యార్థులు భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందన్నారు. నేటి పరీక్ష పత్రాల లీకేజీ పట్ల కనీసం స్పందించకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోడీ కనీసం విద్యార్థుల పట్ల ఎటువంటి స్పందన లేకుండా నిర్లక్ష్యం ప్రధాని నరేంద్ర మోడీ కనీసం విద్యార్థుల పట్ల ఎటువంటి స్పందన లేకుండా నిర్లక్ష్యం వహించడం సరైనది కాదని అన్నారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటం మాడుతున్న బిజెపి కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి వీడి నీట్ పరీక్షను రద్దు చేసి తిరిగి నీట్ పరీక్ష ను నిర్వహించాలి లేనియెడల ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేక వెంకటేష్, వికాస్, ప్రవీణ్, అశోక్, హర్ష తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలందించి ప్రజల మన్ననలు పొందండి..




స్తంభాద్రి నూతన హాస్పిటల్ ను ప్రారంభించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క,వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.

ఖమ్మం /తల్లాడ జూన్ 30 (అక్షరంన్యూస్)

అత్యాధునిక సాంకేతికత, అత్యుత్తమ నిపుణుల వైద్య బృందం తో ప్రజానీకానికి నాణ్యతతో కూడిన మెరుగైన వైద్యసేవలు అందించేందుకు స్తంభాద్రి హాస్పిటల్ ను నెలకొల్పడం జరిగింది ఈ హాస్పిటల్ ను ఆదివారం తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క ప్రారంభించారు. ఖమ్మం లోని నెహ్రూ నగర్ లో నూతనంగా నిర్మించిన స్తంభాద్రి హాస్పిటల్ ను ఆదివారం డిప్యూటీ

సీఎం మల్లు భట్టివిక్రమార్క, రాష్ట్ర వ్యవసాయమంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ప్రారంభించి వారు మాట్లాడారు..ఖమ్మం నగరం నడిబొడ్డులో ఖమ్మం ఉమ్మడి జిల్లాలతో పాటుగా సమీప జిల్లాలు సూర్యాపేట, నల్లగొండ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మహబూబాబాద్ జిల్లా, సమీప సరిహద్దు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ లోని వత్సవాయి, నందిగామ, ప్రాంతాలనుంచి కూడా ప్రజలు వైద్య సేవలు పొందేందుకు ఖమ్మం జిల్లా కేంద్రానికి వస్తున్న నేపద్యంలో సామాన్య.. .మధ్యతరగతి ప్రజానీకానికి అత్యాధునిక సౌకర్యాలతో,మెట్రోపాలిటన్ నగరాలకు ధీటుగా స్తంభాద్రి యాజమాన్యం అడ్వాన్స్ వైద్యంను అందుబాటులోకి తీసుకు రావడం సంతోషాదయకమని వారన్నారు...హాస్పిటల్ లో ఒకేచోట దశబ్దకాలం అనుభవం కలిగిన ఐదు రకాల ప్రత్యేక(స్పెషలైజేషన్) వైద్య బృందంచే సేవలు కలిగి ఉండటం హర్షదాయకమని అన్నారు.ప్రజలకు నాణ్యతతో కూడిన వైద్య సేవలు అందిస్తూనే నిరుపేదలకు రాయితీ విధానాన్ని అందిస్తూ.., వారి మన్ననలను పొందాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం స్తంభాద్రి హాస్పిటల్ వైద్య బృందం న్యూరో సర్జన్ డాక్టర్ గట్టినేని సురేష్, ఆర్థో డాక్టర్ డాక్టర్ మేదరమెట్ల అనిల్ కుమార్,యురాలజిస్టు డాక్టర్ గుమ్మడి రాఘవేంద్ర, కార్డియాలజిస్టు డాక్టర్ పేర్ల హర్షతేజ, ఎండి జనరల్ మెడిసిన్ డాక్టర్ డొగిపర్తి కృష్ణ సుమంత్ లు మాట్లాడుతూ...

సువిశాలమైన స్థలంలో,

అరవై వేల చదరపు అడుగుల స్థలంలో, 130 పడకల సౌకర్యంతో... ఐదుగురు స్పెషలిస్టుల డాక్టర్ల వైద్య సేవలతో స్తంభాద్రి హాస్పిటల్ ను నెలకొల్పడం తమ అదృష్టమని, అత్యాధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేసుకున్న స్తంభాద్రి హాస్పిటల్ ను డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, సీపీఐ సీనియర్ నేత పువ్వాడ నాగేశ్వరరావు, ఎంఎల్ సి, బీఆర్ఎస్

పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధుల చేతుల మీదుగా ప్రార%శీ%భించుకోవడం సంతోష దాయకమన్నారు..తమ హాస్పిటల్ లో అత్యాధునిక క్యాథల్యాబ్,సిటీ స్కాన్ సౌకర్యం ను కూడా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు...

ఈ కార్యక్రమంలో నాయకులు నున్నా నాగేశ్వరావు..భాగం హేమంత్ రావ్...పొతినేని సుదర్శన్,గల్లా సత్యనారాయణ ..స్థానిక కార్పొరేటర్ బిజె క్లెమెంట్ మరియు ఇతర ప్రముఖులు...తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకున్న ముఖ్యమంత్రి ఓఎస్డి....!




## రాజన్న గోశాలను సందర్శించిన ముఖ్యమంత్రి ఓఎస్డి.

రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జూన్ - 30 (అక్షరం న్యూస్):

శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని ఆదివారం ముఖ్యమంత్రిఓఎస్డి వేముల శ్రీనివాస్ , ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ తో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు..ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వస్తితో ఘనస్వాగతం పలికారు.. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. కళ్యాణ మండపంలో వేదో ఆశీర్వాదన చేశారు..వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ లో గల రాజన్న గోశాలను సందర్శించి కోడెల స్థితిగతులను అధికారులను అడిగి తెలుసుకున్నారు..గోశాలలో కోడెలకు ఇచ్చే పచ్చి గడ్డి,కాన్సైలేజ్,సోయాబీన్,పల్లిపిండి తావుడు ,ధనము,బాబ్బారా లను పరిశీలించి,అనంతరం గోశాలలోని రికార్డులు పరిశీలించారు..ముఖ్యమంత్రి ఓఎస్డి,ప్రభుత్వ విప్ తో కలసి మీడియా సమావేశం నిర్వహించారు...

సిఎం ఆదేశాలతో రాజన్న గోశాల ను సందర్శించాను..రాజన్న ఆలయానికి రాజన్న కోడెలు ఎంతో ప్రాముఖ్యం.. సిఎం ప్రత్యేకంగా స్వయంగా చెప్పారు...ఇది వరకే గోశాలను ఎండమెంట్ కమిషనర్ విజిట్ చేశారు..400 ఉండాల్సిన గోశాల షెడ్ లో 1500 వరకు ఉన్నాయి..కొంత అనారోగ్యం కారణంగా కోడెలు మృతి చేందుతున్నాయి.. బురద నీరు లేకుండా సీసీ రోడ్ నిర్మాణం, కొత్త షేడ్స్ నిర్మాణం కోసం ఆదేశాలు జారీ అయ్యాయి.. గోశాల ఆధునికరణ కోసం మరిన్ని నిధులు వేచిస్తున్నము..కోడెల సంరక్షణ కోసం ప్రభుత్వం సిద్ధంగా ఉంది...మళ్ళీ రైతులకి ఇచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నాం..రాజన్న గోశాలలో పర్మనెంట్ గా వైద్య సిబ్బందిని నియమిస్తంభక్తుల మనోభావాలను గౌరవించేందుకు ప్రతి చర్యలు తీసుకుంటాం..అనంతరం ప్రభుత్వ విప్ మాట్లాడుతూదేవాలయ అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి పట్టుదలతో ఉన్నారు...గత 5నెలల క్రితమే రాజన్న ఆలయం, గోశాల అభివృద్ధి కొరకు రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేసాం...

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో గతంలో వెనక్కి వెళ్లిన వి.టి.ఏ.డి.ఏ నిధులు రూ. 20కోట్లను తిరిగి రప్పించడం జరిగిందని, మధ్యలో ఎన్నికల కోడ్ వల్ల అభివృద్ధిలో కొంత ఆలస్యం జరిగిందని అన్నారు.

రాజన్నకు కోడె మొక్కులు చెల్లించుకునే భక్తులు ఆరోగ్యంగా, పాలు మరచిన, నిర్ణీత వయసు నిండిన కోడెలను మాత్రమే సమర్పించాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. వారి వెంట ఈ ఈ రాజేష్, డి ఈ లు రఘునందన్, రామేశ్వరరావు, ఏఈఓ లు హరికిషన్,జయ కుమారి, ప్రతాప నవీన్, బ్రాహ్మణ గారి శ్రీనివాస్ ఆలయ పర్యవేక్షకులు తిరుపతిరావు, నటరాజ్ నాగుల మహేష్, ప్రోటాకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు, ఈవో సిసి ఎడ్ల శివ సాయి, ఆలయ అధికారులు ప్రజాప్రతినిధులు ఉన్నారు..



# మహిళలకు ఆర్థికచేయూత

### గ్రామాల్లో మీ సేవ కేంద్రాల అప్పగింత

### శిక్షణతో పాటు, రుణ మంజూరుకు కసరత్తు

హైదరాబాద్,జూన్30(అక్షరంన్యూస్)

స్వయం సహాయక సంఘాలకు తెలంగాణ ప్రభుత్వం బంపర్ ఆఫర్ ప్రకటించింది. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో మీ సేవ కేంద్రాలను కూడా మహిళా సంఘాలకు అప్పగించాలని నిర్ణయించింది. ఈ సేవ, మీ సేవ పేరుతో కేంద్రాలను మంజూరు చేస్తోంది. ప్రభుత్వ నిర్ణయంతో గ్రామీణ ప్రజలకు మీ సేవ ద్వారా ఆన్‌లైన్ సేవలు అందడంతో పాటు వాటి నిర్వహణ ద్వారా మహిళా సంఘాలు

కూడా ఆర్థికంగా లాభం పొందనున్నాయి. ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా 4525 మీసేవ కేంద్రాలు ఉన్నాయి. అయితే వీటిలో మూడు వేల వరకు పట్టణ, నగర ప్రాంతాల్లోనే ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో తక్కువగా ఉన్నాయి. పన్నెండు వేలకుపైగా పంచాయతీలు ఉంటే.. వెయ్యి గ్రామాల్లోనే మీ సేవ కేంద్రాలున్నాయి. ఈ సేవ కేంద్రాలు అందుబాటులో లేకపోవడం వల్ల చిన్న పనులకు కూడా ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాల్సి వస్తోంది. ఈ పరిస్థితిని గమనించిన తెలంగాణ ప్రభుత్వం మహిళా సంఘాలకు వీటిని కేటాయించాలని నిర్ణయించింది. గ్రామాల్లో మీ సేవ కేంద్రాలు పెట్టుకునేందుకు స్వయం సహాయ సంఘాలకు రెండున్నర లక్షల వరకూ రుణం మంజూరు చేయనున్నారు. ఈ ధనంతో ఈ సేవ కేంద్రాలకు అవసరమైన సాంకేతిక పరికరాలను కేటాయిస్తారు. గ్రామీణ ప్రాంతాల్లోనే ఏర్పాటు చేస్తారు కాబట్టి.. ఆ కేంద్రాలకు అవసరమైన స్థలం కూడా ప్రభుత్వ భవనాలలోనే లభ్యతను బట్టి కేటాయించే అవకాశం ఉంది. ఇంటర్ పాసైన వారిని ఆపరేటర్లుగా పని చేసేందుకు శిక్షణ ఇప్పిస్తారు. మీ సేవ అధికారుల పర్యవేక్షణలో ఇవి పని చేస్తాయి. మీ సేవ కేంద్రాల ఏర్పాటుకు ముందుకొచ్చే సంఘాలను ఎంపిక చేయాలని అన్ని జిల్లాల కలెక్టర్లను ప్రభుత్వం తాజాగా ఆదేశించింది. ఆగస్టు 15నాటికి గ్రామాల్లో మీసేవ కేంద్రాలను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తోంది. మహిళల అభ్యున్నతికి రేవంత్ సర్కార్ పలు కార్యక్రమాలు చేపడుతోంది. ఇటీవల మహిళాశక్తి క్యాంటీన్లను కూడా ప్రారంభించారు. నే ఎస్‌హెచ్‌జీ సభ్యులతో మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేయిస్తున్నారు. వరంగల్ పర్యటనలో రేవంత్ రెడ్డి మహిళా శక్తి క్యాంటిన్లను ప్రారంభించారు. మహిళా సంఘాలకు అనేక ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న రేవంత్ సర్కార్ క్యాంటీన్ విస్తీర్ణంకు అనుగుణంగా ఒక్కోదాంట్లో ఐదు నుంచి 20 మంది సభ్యులు పనిచేయాల్సి ఉంటుంది. ఇందుకోసం ఆసక్తి, కష్టపడే తత్వం కలి గిన 50 మంది స్వయం సహాయక సంఘాల సభ్యులను ఎంపిక చేశారు. శిక్షణ కూడా ఇచ్చారు. ఇప్పుడు మీ సేవ కేంద్రాలను కూడా మహిళా సంఘాలకు కేటాయిస్తుండటంతో.. మహిళలు పెద్ద ఎత్తున ఆర్థికంగా నిలబడే అవకాశం కలుగుతోంది.

## కేజ్రీవాల్‌కు మరోమారు షాక్

### 12 వరకు జ్యుడిషియల్ కస్టడీ

న్యూఢిల్లీ,జూన్30 అక్షరంన్యూస్)

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు 3 రోజుల సీబీఐ కస్టడీ శనివారం పూర్తయింది. కస్టడీ ముగియడంతో సీబీఐ అధికారులు.. కేజ్రీవాల్‌ను కోర్టులో హాజరు పరిచారు. విచారించిన రౌస్ అవెన్యూ కోర్టు కేజ్రీకి మరో 14 రోజులు జ్యుడీషియల్ కస్టడీ విధిస్తూ తీర్పు వెలువరించింది. జులై 12 వరకు ఆయన రిమాండ్‌లో ఉండనున్నారు. కోర్టు తీర్పుతో కేజ్రీకి, ఆమ్ ఆద్మీ పార్టీకి షాక్ తగిలినట్టైంది. కేజ్రీవాల్‌ని మరి కాసేపట్లో తీహార్ జైలుకు తరలించనున్నారు. అరవింద్ కేజ్రీవాల్‌ను వెంటనే జైలు నుంచి విడుదల చేయాలని బీజేపీని ఆమ్ ఆద్మీ పార్టీ డిమాండ్ చేసింది. ఇందులో భాగంగా శనివారం ఢిల్లీలోని దిన్ దయాళ్ ఉపాధ్యాయ మార్గ్‌లోని బీజేపీ కేంద్ర కార్యాలయం ఎదుట ఆప్ పార్టీ శ్రేణులు ఆందోళన చేపట్టాయి. ఆ క్రమంలో బీజేపీకి వ్యతిరేకంగానినాదాలు చేశాయి. కేంద్ర ప్రభుత్వ సంస్థల దుర్వినియోగం, నియంత పాలన అంతం.. కోసం అంటూ పార్టీ శ్రేణులు ప్లకార్డులను ప్రదర్శించాయి. మరోవైపు బీజేపీ కేంద్ర కార్యాలయం వద్ద అనుమతి లేదంటూ ఆప్‌కి చెందిన ఆందోళనకారులను పోలీసులు నిలిపివేసే ప్రయత్నం చేశారు. ఆ క్రమంలో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి.

## బీహార్‌కు ప్రత్యేకహోదా ఇవ్వండి

### జెడియూ సమావేశంలో నేతల డిమాండ్

పట్నా,జూన్30(అక్షరంన్యూస్)

ఏపీలో అత్యధిక ఎంపీ సీట్లు సాధించిన టీడీపీ, ఇటు బిహార్‌లో గణనీయ సంఖ్యలో ఎంపీ స్థానాలు గెలుచుకున్న జేడీయూ సాయంతో మూడోసారి ఎన్డీయే పగ్గాలు చేపట్టింది. దీంతో ఏపీ సీఎం చంద్రబాబు, బిహార్ సీఎం నితీశ్ కుమార్ ప్రధాని మోదీ ముందు పెద్ద కోరికలే కోరే అవకాశం ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చలు జరిగాయి. వీటిని నిజం చేస్తూ నితీశ్ కుమార్.. మోదీ ముందు భారీ డిమాండ్ ఉంచారు. అదే ప్రత్యేక హోదా. ఏపీలాగే ఎన్నో ఏళ్ల నుంచి బిహార్ కూడా కేంద్ర ప్రభుత్వాన్ని ప్రత్యేక హోదా అడుగుతోంది. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వ ఏర్పాటులో తాము కీలకంగా ఉన్నామని భావిస్తున్న జేడీయూ ఇదే అదనుగా భావిస్తూ ప్రత్యేక హోదా అంశాన్ని మళ్లీ తెరపైకి తెస్తోంది. బిహార్‌కు ప్రత్యేక హోదా ఇవ్వాలని సీఎం నితీశ్ కుమార్ నేతృత్వంలోని జనతాదళ్ యునైటెడ్ (జేడీయూ) డిమాండ్ చేసింది. హోదా లేకుంటే ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ ఇవ్వాలని కోరింది. ఎన్డీయేలో భాగస్వామ్యంగా ఉన్న ఆ పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశంలో ఈ మేరకు తీర్మానం చేసింది. తీర్మానంలో రాష్ట్రం ఆర్థికంగా, అభివృద్ధిలో వెనుకబడి ఉండటాన్ని ప్రస్తావించింది. ఈ నేపథ్యంలో రాష్ట్రానికి ప్రత్యేక హోదా అవసరమని, దీర్ఘకాలంగా ఉన్న ఈ డిమాండ్‌ను నెరవేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. దీంతోపాటు ఈ మధ్యే రిజర్వేషన్లను 65 శాతానికి పెంచిన కోటాను కాపాడుకోవాల్సిన అవసరాన్ని ఈ తీర్మానంలో పేర్కొన్నారు. న్యాయ పరిశీలన, రక్షణ కోసం రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో రిజర్వేషన్ కోటాను చేర్చాలని జేడీయూ ప్రతిపాదించింది. అలాగే ఈ కోటాను నిరంతరాయంగా అమలు చేస్తామని ఆ పార్టీ హామీ ఇచ్చింది. ఇదే సమావేశంలో ఆ పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా పార్టీ అధిష్టానం సంజయ్ ఝాను నియమించారు. నితీష్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కోర్ మీటింగ్‌లో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇవాళ జరిగిన పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశంలో రెండు ముఖ్యమైన ప్రతిపాదనలు ఆమోదం పొందాయి. అవి ఒకటి సంజయ్ ఝా నియామకం. రెండు జేడీయూ.. ఎన్డీయే కూటమిలోనే కొనసాగడం. ఈ నిర్ణయాలకు సభ్యులు ఆమోదం తెలిపారు.

# ఉభయ రాష్ట్రాల సమస్యలపై చర్చించాలి





• **ఉమమడిగా పోరాడితేనే సానుకూలత**

హైదరాబాద్,జూన్30అక్షరంన్యూస్)

ఆర్థికస్థితి వెక్కిరిస్తున్న వేళ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీపై గురుతర బాధ్యతలు ఉన్నాయి. ఎన్నికల ముందు లేవనెత్తిన వివిధ సమస్యలను నెమరు వేసుకుని పరిష్కరించాల్సిన ఆవశ్యకత ఉంది. ప్రధానంగా ఆర్థిక క్రమశిక్షణ పాటించాల్సి ఉంది. ఉదార పథకాలను పక్కన పెట్టి బొక్కసం నిండుకునేలా మెల్లగా అడుగులు వేయాలి. అనేక పథకాలను సమీక్షించి కఠిన చర్యలు తీసుకుంటే తప్ప ఆర్థిక క్రమశిక్షణ సాధ్యం కాదు. ఇందులో ప్రధానంగా ధరణి అక్రమాలను నిరోధించాలి. రైతుబంధును సరళీకరించాలి. చిన్న, సన్నకారు రైతులకు మాత్రమే సాయం అందేలా చూడాలి. ఫామ్‌హౌజ్‌ల కోసం కొనుకున్న భూములకు రైతుబంధు అమలు చేయకుండా చూడాలి. కిలో రూపాయి బియ్యంపైనా సమీక్షించాలి. మార్కెట్లో బియ్యం ధరలు మండిపోతున్నాయి. ఈ క్రమంలో కిలో రూపాయి బియ్యం ఇవ్వడం దోచి పెట్టడమే తప్ప మరోటి కాదు. ఇబ్బడిముబ్బడిగా ఉన్న తెల్లకార్డులను తొలగించాలి. పేదరికంపై హేతుబద్దత ఆధారంగా ముందుకు సాగాలి. డబ్బుల పందేరం చేసే కార్యక్రమం లేదా పథకం ఏదైనా సమీక్షించాల్సిందే. ఎస్సీ కార్పోరేషన్ను పునరుద్ధరించి దళితులు స్వయంశక్తితో ఎదిగేందుకు వడ్డీరహిత రుణాలు ఇచ్చి వారిని ప్రోత్సహించాలి. అలాగే ఇబ్బడిముబ్బడిగా సలహాదారులను పెట్టే సంప్రదాయాన్ని పక్కన పెట్టాలి. వీటికి లక్షల్లో జీతాలు తగలేసి, ప్రభుత్వ ఖజానాను దివాళా తీయించడం మానుకోవాలి. ఇకపోతే విభజన సమస్యలపై కేంద్రంతో పోరాడి సాధించాలి. ఆనాడు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను పార్లమెంట్ వేదికగా నిలదీయడంలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపిలు ముందుండాలి. ఎపి విభజన జరిగాక ఇరు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు కేంద్రంపై ఒత్తిడి పెంచలేక పోయాయి. అందువల్ల కేంద్రం నిర్మాణా త్మక సహకారం అందించలేక పోయింది. ఎపి రాజధానిపై కేంద్రం చేతులెత్తేసింది. విశాఖ స్టీల్ ఆందోళనలను పట్టించుకోవడంలేదు. కడప ఉక్కును పక్కన పెట్టారు. బయ్యారం ఉక్కు ఊసే లేదు. ఇక ఏంచేశారో చెప్పడానికి ఏమీ లేదు. ఉభయరాష్ట్రాల మధ్య సమస్యలను పట్టించుకోలేదు. కృష్ణా, గోదావరి జలవివాదాన్ని కూడా సత్వరంగా పరిష్కరించాలన్న ఆలోచన చేయలేదు. విభజన సమస్యల పరిష్కారం పేరుతో కమిటీ వేసినా..విభజన హామీలపై మాత్రం కేంద్రం నోరు మెదపడం లేదు. దీనిపై ఈ రెండు రాష్ట్రాలు నేరుగానే పోరాడాల్సిన అవసరం ఇప్పుడు వచ్చింది. సమస్యలను నాన్చకుండా త్వరగా పోరాడితేనే మంచిది. స్థానిక బిజెపి నేతలు కూడా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సమస్యలు ప్రస్తావించి సాధించే తెలివిని ప్రదర్శించలేదు. దూకుడు రాజకీయాలతో, వారు చేస్తున్న విన్యాసాలు అభాసుపాలు చేస్తున్నాయి. ఈ క్రమంలో గత విభజన సమయంలో ఇచ్చిన హామీలను ముందుకేసి..అసలు కేంద్రం ఎందుకిలా వ్యవహరిస్తున్నదో నిలదీయాలి. విభజన హామీలు అమలు చేయకుండా కేంద్రం రాష్ట్రానికి ద్రోహం చేసినా వైసిపి పెద్దగా పోరాడలేదు. మోడీ బురిడీ కొట్టించి కాలయాపన చేయడంతో పదేళ్లు గడిపేశారు. గతంలో దీర్ఘకాలం బిజెపితో టిడిపి సాగించిన పొత్తు రాజకీయాలు ఇప్పుడు అవకాశంగా తీసుకోవాలి. ఇక్కడ కూటమి ప్రభుత్వం ఉన్నందున తగిన చొరవ తీసుకునేలా చంద్రబాబు కృషి చేయాలి. కృష్ణపట్నం జెన్‌కోను రాష్ట్ర ప్రభుత్వం అదానీకి ధారాదత్తం చేస్తున్నది. గంగవరం పోర్టును అప్పగించేశారు. సహకార చెక్కర, పాలసంఘాలను దెబ్బతీశాయి. ప్రత్యేకహోదాను పక్కనపెట్టి ఇద్దరూ కీచులాడుకున్నారు. నరేంద్రమోదీ నాయకత్వంలో ఎన్‌డిఎ మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చినందున గతంలో లాగా దూకుడు ప్రదర్శించకపోవచ్చు. కాబట్టి ఇరు తెలుగు రాష్ట్రాల నేతలు ఉమ్మడిగా పోరాటం చేస్తే మంచిది.తెలుగు రాష్ట్రాల భవిష్యత్ ఏమిటన్నది ఉమ్మడిగా చర్చించాల్సిన అవసరం ఉన్నది. ప్రధానంగా తెలంగాణకు సంబంధించి ఇక్కడి కాంగ్రెస్ గట్టిగా నిలదీయాల్సిందే. బిజెపి నేతలను కూడా నిలదీయాలి. లేకుంటే సమస్యలు సమస్యలుగానే ఉంటాయి.

# ఉమ్మడి జిల్లాలో చురుకుగా కాంగ్రెస్

• **స్థానిక ఎన్నికలే లక్ష్యంగా సాగుతున్న రాజకీయం**

• **పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టామన్న షబ్బీర్ అలీ**

నిజామాబాద్,జూన్30అక్షరంన్యూస్)

ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ బలోపేతానికి నేతలకు అవకాశం దొరికింది.

ఇప్పటికే అంతా మళ్లీ పాతగూటికి చేరుతున్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో సత్తా చాటేలా అడుగుల వేస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో గత ఆరనెలలుగా ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ కార్యకలాపాలు పెరిగాయి. ఇప్పుడు కార్యకర్తలు కూడా ధైర్యంగా కార్యక్రమాలను ముందుకు తీసుకుని వెళుతున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడం, షబ్బీర్ అలీ ప్రభుత్వ సలహాదారు కావడంతో అనేక కార్యక్రమాలకు

అవకాశం ఏర్పడింది. జిల్లాకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీమంత్రి షబ్బీర్ అలీ ఇప్పటికే పలు కార్యక్రమాలతో ముందుకు సాగుతున్నారు. జిల్లాలో పార్టీ విస్తరణకు గల అవకాశాలను అందిపుచ్చు కుంటున్నారు. ప్రధానంగా జిల్లాలో పసుపు, ధాన్యం, ఎర్రజొన్న రైతుల సమస్యలపై పోరాడడం ద్వారా రైతుల్లో కొంత సానుభూతిని సాధించారు. ఈ విషయాల్లో బిఆర్ఎస్, బిజెపిలు విఫలం అయ్యాయని షబ్బీర్ అలీ అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో రైతు సంక్షేమానికి పెద్దపీట వేసామని అన్నారు. త్వరలోనే రుణమాఫీతో వారిలో మరింత భరోసా పెరగనుంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో రైతులకు ఒకే దఫాలో రూ.2లక్షల రుణమాఫీ చేస్తామన్న



హామీకి అడుగు పడుతోంది. ఉపాధిహామీ పథకాన్ని వ్యవసాయ అనుసంధానం, పంట బీమా, వరికి క్వింటాల్‌కు రూ.2500 చెల్లిస్తామన్నారు. రేవంత్ రెడ్డి కూడా ఇప్పటికే పసుపు రైతుల పోరాటానికి మద్దతుగా నిలిచి ఇక్కడి కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్సాహం నింపారు. ఎన్నికల ఫలితాలు కూడా అనుకూలంగా రావడంతో ఇంతకాలం స్తబ్దుగా ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలకు నయాజోష్ వచ్చిందని షబ్బీర్ అలీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గతంలో ఆర్మూర్ లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాజీవ్ రైతు భరోసా దీక్ష విజయవంతమైంది. ఆశావహులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. దీనికితోడు మాజీ ఎంపీ మధుయా ష్కీ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ గౌడ్ ల వల్ల అదనపు బలంగా మారింది. జిల్లా రాజకీయాల్లో వీరు కూడా తమవంతుగా ఉత్సాహం నింపుతున్నారు. మధుయాష్కీ నిజామాబాద్ పార్లమెంట్ నుంచి రెండు పర్యాయాలు ప్రాతినిథ్యం వహించారు. ఆయనకు అధినాయకులతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. అలాగే, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌గౌడ్‌తో నాయకులకు, కార్యకర్తలకు చనువు వుంది. ఎన్ఎస్‌యూఐ నాయకుడిగా ఉన్నప్పటి నుంచి అందరితో సంబంధాలు ఉన్నాయి. మొత్తంగా పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని భావిస్తున్నారు. ఈ క్రమంలో పార్టీలో క్రీయాశీలకంగా ఉండాలని చాలామంది ముందుకు వస్తున్నారని అన్నారు. గత మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ ప్రభావం ఏ మాత్రం కనిపించలేదు. అనేక చోట్ల పోటీ చేయడానికి అభ్యర్థులు కూడా దొరకలేదు. కాంగ్రెస్‌కు నాయకత్వ కొరత ఉండడంతో అనేక మంది బీజేపీ వైపు మొగ్గ చూపారు. ఆ పార్టీ టికెట్ కోసం పోటీ పడ్డారు. స్థానికంగా కాంగ్రెస్ నాయకులను పట్టించుకునే వారు లేకపోవడంతో నిరుత్సాహానికి గురయ్యారు. ఈ సమస్యలు ఇక ఉండవని షబ్బీర్ అభిప్రాయపడ్డారు. మెల్లగా పాతవారందరూ మళ్లీ కాంగ్రెస్ పార్టీ గూటికి వస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి వెళ్లిన వారికి ఇప్పుడు మళ్లీ అవకాశం వచ్చింది. మున్ముందు స్థానిక ఎన్నికలు ఉండడంతో పరిస్థితి మారుతోంది. స్థానిక ఎన్నికల్లో జిల్లాలో బలం చాటుతామని షబ్బీర్ అలీ కూడా ధీమాగా ఉన్నారు.

# ప్రజాపాలనలో ఇంతటి నిర్బంధమా?

**గృహ నిర్బంధంపై బిఆర్ఎస్ నేత రాకేశ్ రెడ్డి**

వరంగల్,జూన్30అక్షరంన్యూస్)

ప్రజా పాలనలో పోలీస్‌ల పహారాలు, నిర్బంధాలు ఎందుకు అని బీఆర్ఎస్ నాయకుడు ఏనుగుల రాకేశ్ రెడ్డి ప్రశ్నించారు. ప్రజా ప్రభుత్వం అంటూ బీరాలు పలుకుతూ ప్రతిపక్ష నాయకులపై ఈ అంక్షలు ఎందుకు అని నిలదీశారు. సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ పర్యటన సందర్భంగా ఏనుగుల రాకేశ్ రెడ్డిని హౌస్ అరెస్టు చేశారు. రాకేశ్ రెడ్డి సహా 40 మంది మంది ముఖ్య కార్యకర్తల నిర్బంధించారు. దీంతో ప్రభుత్వం తీరుపై రాకేశ్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరు నెలల పాలనకే ఇంత అభద్రతాభావమా.. ఇంతటి అరాచకమా? అని ఏనుగుల రాకేశ్‌రెడ్డి మండిపడ్డారు. తమకు కొట్లాడటం కొత్తకాదని తెలిపారు. కేవలం నిర్మాణాత్మక సూచనలను ప్రజల కోణంలో విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి సహా సగం కేబినెట్, ఎంపీలు, ఎమ్మెల్యేలు ఓ ప్రైవేటు హాస్పిటల్ ఓపెనింగ్ కోసం ఎగవేసుకుని వస్తున్నారని.. అయినప్పటికీ వరంగల్‌కు సీఎం వస్తున్నాడన్న వాతావరణమే ఎక్కడా కనిపించడం లేదని విమర్శించారు. తెలంగాణ భవన్‌లో తన ప్రెస్ మీట్ తర్వాతే సీఎం పర్యటనలో మార్పులు వచ్చాయని ఏనుగుల రాకేశ్ రెడ్డి అన్నారు. ప్రతిపక్ష నాయకులు ప్రశ్నించేదాక సీఎం హోదాలో ఎలా పర్యటించాలో ఆయనకు తెలియడం లేదని ఎద్దేవా చేశారు. కాకతీయ కళాతోరణాన్ని అధికారిక చిహ్నం నుంచి తొలగించడంపై ముఖ్యమంత్రి స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాకతీయ కళా తోరణం రాచరిక దర్పం అన్న వ్యాఖ్యలు ఓరుగల్లు ప్రజలను తీవ్రంగా బాధించాయని ఏనుగుల రాకేశ్ రెడ్డి అన్నారు. కాబట్టి, సీఎం రేవంత్ రెడ్డి ఆ మాటలు వెనక్కి తీసుకొని, ఓరుగల్లు ప్రజలకు బేషరతుగా బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. వరంగల్ దాటేలోగా కాకతీయ తోరణం తొలగింపుపై స్పష్టత ఇవ్వాలన్నారు. లేకపోతే, ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, నాయకులంతా రేవంత్ రెడ్డి ఇంటిముందు టెంటు వేసుకొని ధర్నా చేయాలని సూచించారు. లేదంటే మీ క్యాంప్ ఆఫీస్‌ల ముందు ప్రజలు కుర్చుకుంటారని చెప్పారు. కడుపు మీద కొట్టినా ఓర్చుకుంటాం. కానీ, మా ఆత్మగౌరవాన్ని దెబ్బ తీయాలని చూస్తే ఊరుకోమని హెచ్చరించారు.

## కుటుంబ వ్యవస్థే బలం!

తిరుపతి,జూన30అక్షరంన్యూస్)

సమాజ శ్రేయానికి కుటుంబ శ్రేయమే బలమైన పునాది. ప్రధానంగా హైందవ కుటుంబ సభ్యుల్లో అన్నదమ్ములు, అక్కచెల్లెళ్లది ఎంతో కీలకమైన పాత్ర. వీరి ఐకమత్యం, అనురాగంమీదనే కుటుంబ గౌరవం, ఆధారపడిఉంది. అందువల్ల మనమంతా భగవంతుడిపై నమ్మకంతో పాటు,,కుటుంబ గౌరవాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. అప్పుడే మన మానసిక స్థితి బలంగా ఉంటుంది. భారతదేశ కుటుంబ వ్యవస్థ ఎంతో బలమైనదే కాకుండా పవిత్రమైనది కూడా! అంతేకాదు అది ఆదర్శవంత మైనది కూడా. పూర్వం, సమష్టి కుటుంబంలో తల్లిదండ్రుల నీడలో అన్నదమ్ములు, అక్కచెల్లెళ్లు, కొడుకులు, కోడళ్లు అంతా కలిసి పరస్పరసహకారంతో, ప్రేమాభిమానాలతో పదిమందీ మెచ్చుకునే విధంగా, సుఖశాంతులతో, ఏ పొరపొచ్చాలు లేకుండా జీవితం కొనసాగించేవారు. ఎప్పుడు ఏ సమస్య వచ్చినా ఒకరినొకరు సంప్రదించుకొంటూ తమంతట తామే పరిష్కారమార్గాన్ని తెలుసుకునేవారు. కాలాంతరాన సమష్టి కుటుంబాల సంఖ్య బాగాతగ్గి వ్యష్టి కుటుంబాల సంఖ్య పెరగడం మొదలైంది. అందుకు కారణాలనేకం. విద్య, ఉపాధి, వివాహం, వివాదం-ఏదైనా కావచ్చు. మానవసంబంధాలకు, అనుబంధ, బాంధవ్యాలకు విఘాతం ఏర్పడటం ఎంత మాత్రం వాంఛనీయం కాదు. భారతీయ కుటుంబాలకు కొన్ని మూలాలున్నాయి, విలువలున్నాయి. కుటుంబ బలమే ప్రేమను, ఐకమత్యాన్ని, ఖ్యాతిని పెంపొందించగలుగుతుంది. కరోనాలాంటి సమయంలో మరింత బలంగా మన మనసు పనిచేస్తుంది. కుటుంబ వ్యవస్థ ఎంత బలంగా ఉంటే సమాజాం అంత బలంగా ఉంటుంది.

# కల్కి పార్ట్-2 కోసం వేచిచూస్తున్నా: తలైవా

**అద్భుతంగా ఉందటంటూ నాగార్జున కితాబు**



హైదరాబాద్,జూన్ 30అక్షరంన్యూస్)

నాగ్ అశ్విన్ దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా తెరకెక్కిన 'కల్కి 2898 ఏడీ' తాజాగా ప్రేక్షకుల ముందుకువచ్చి మంచి టాక్‌ను సొంతం చేసుకుంది. ఈ సినిమాపై సినీ ప్రముఖులు ప్రశంసలు కురిపిస్తున్నారు. తాజాగా ఈ సినిమాను ఉద్దేశిస్తూ అగ్ర కథానాయకులు రజనీకాంత్,నాగార్జున పోస్ట్‌లు పెట్టారు. చాలా అరుదుగా సినిమా విషయాలపై పోస్ట్ పెట్టే రజనీ 'కల్కి' చిత్రబృందంపై ప్రశంసలు కురిపించడంతో ప్రభాస్ అభిమానులు సంబరపడుతున్నారు. కల్కి' అద్భుతంగా ఉంది. ఇండియన్ సినిమాను నాగ్‌అశ్విన్ మరో స్థాయికి తీసుకెళ్లారు. ఇందులో నటించిన వారికి, ఈ సినిమా కోసం పనిచేసిన అందరికీ శుభాకాంక్షలు. దీని రెండోభాగం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నా' అని రజనీకాంత్ పేర్కొన్నారు. ఈ పోస్ట్‌కు దర్శకుడు నాగ్ అశ్విన్ రిప్లై ఇస్తూ.. మాటలు రావడం లేదన్నారు. టీమ్ అందరి తరఫున కృతజ్ఞతలు చెప్పారు. నాగార్జున కూడా సోషల్ మీడియా వేదికగా టీమ్‌కు అభినందనలు తెలిపారు. 'నాగ్ అశ్విన్ మిమ్మల్ని ఒకసారి కలవాలి. అమితాబ్ మీరు అసలైన మాస్ హీరో.. మీ నటనతో మరోసారి ఆశ్చర్యపరిచారు. పార్ట్2లో కమల్ హాసన్‌ని చూడడం కోసం వేచిచూస్తున్నా. ప్రభాస్ నువ్వు మరోసారి సత్తా చాటావు. దీపికా చాలా అద్భుతంగా నటించారు. మీరంతా కలిసి ఇండియన్ సినిమా స్థాయిని మరోసారి నిరూపించారు' అని ప్రశంసించారు. మరోవైపు 'కల్కి'పై ప్రశంసలు కురిపిస్తూ హాలీవుడ్ మీడియా కథనాలు రాసింది. ప్రముఖ హాలీవుడ్ మీడియా సంస్థ డెడ్ లైన్ 'కల్కి' అద్భుతంగా ఉందని పేర్కొంది. దీంతో ప్రభాస్ అభిమానులు ఈ విశేషాలను షేర్ చేస్తున్నారు.

# పార్లమెంట్ స్తంభన కాదు..చర్చ సాగాలి !

హైదరాబాద్,జూన్ 30అక్షరంన్యూస్)

పార్లమెంటులో ప్రజల సమస్యలపై చర్చ సాగాల్సిందే. చర్చకు విపక్షాలు పట్టుబట్టాల్సిందే. చర్చలకు ప్రభుత్వం సహేతుకంగా సమాధానం ఇవ్వాల్సిందే. ఇటీవల నీట్ పరీక్షలపై దుమారం చెలరేగింది. పేపర్ లీకేజీ వ్యవహారం చూస్తుంటే ఇదంతా కొందరు ఆడిన డ్రామాగా కనిపిస్తోంది. లక్షలాదిమంది విద్యార్థులను మోసం చేసి..కొందరు తమ స్వార్థం కోసం పేపర్ లీక్ చేశారని అర్థం అయ్యింది. దీనిపై చర్చించాలని లోక్‌సభలో విపక్షనేత రాహుల్ గాంధీ పట్టుబట్టారు. ఆయన పట్టుబట్టడం..వాయిదా తీర్మానాన్ని స్పీకర్ తిరస్కరించడం జరిగింది. పార్లమెంట్ వాయిదా పడడంతో ఒకరోజు పార్లమెంట్ వృధా అయ్యింది. ప్రధాన ప్రతిపక్షం సమస్యలను ప్రస్తావించే క్రమంలో రూల్ పొజిషన్ కూడా స్టడీ చేయాలి. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానం ఆమోదించడం అవసరం. దీనిపై చర్చ జరుగుతుంది. ఈ చర్చలో నీట్‌పైనా చర్చించే అవకాశం ఉంటుంది. విపక్షం ఈ సందర్భంగా నీట్ అంశాన్ని ఉపయోగించుకుని ఉండాల్సింది. కానీ చర్చకు పట్టుబట్టడంతో పార్లమెంట్ ఉభయసభలు వాయిదా పడ్డాయి. పార్లమెంట్ స్తంభించిందన్న వార్తలు వచ్చాయి. దీంతో ఈ సమస్య ఆ ఒక్కరోజుతోనే ముగిసింది. కానీ చర్చ సాగివుంటే నిజాలు బయటకు వచ్చేవి. నిజానికి అనేక అంశాలు గత పదేళ్లుగా నానుతున్నాయి. వీటన్నింటిని చర్చించే సత్తా కలిగిన విపక్షం ఇప్పుడు లోక్‌సభలో ఉంది. పార్లమెంట్ సమావేశాలు నిముషం కూడా వృధా కాకుండా చూస్తూనే.. చర్చకు తెరలేపాలి. పార్లమెంట్‌ను స్తంభింప చేయడం, వాకౌట్లు చేయడం పాతపద్ధతి. రూల్ పొజిషన్ మేరకు నోటీసులు ఇచ్చి చర్చ చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవడంలో విపక్షం వ్యూహాత్మకంగా అడుగులు వేయాలి. అప్పుడే సమస్యల వ్యవహారం ప్రజల ముందుకు వస్తుంది. పార్లమెంటులో పాలకుల దుర్నీతిని ఎండగట్టేందుకు వ్యూహం కూడా కావాలి. అధికారపక్షం పార్లమెంట్ వాయిదానే కోరుకుంటుంది. ఇది గమనించాల్సి ఉంది. నీట్ పరీక్షల్లో అవకతవకలపై పార్లమెంటు ఉభయసభలు శుక్రవారం దద్దరిల్లాయి. నీట్‌పై సమగ్ర చర్చను చేపట్టాలన్న తమ డిమాండ్‌కు అధికారపక్షం అంగీకరించకపోవటంతో ప్రతిపక్ష ఎంపీలు నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై తొలుత చర్చిద్దామని, ఆ సందర్భంగా నీట్‌పైనా చర్చ జరపవచ్చన్న ప్రభుత్వ సూచనకు విపక్షాలు అంగీకరించలేదు. దీంతో ఉభయసభల్లో ప్రతిష్టంభన నెలకొంది. ఫలితంగా పలుమార్లు వాయిదా పడ్డాయి. ఉదయం లోక్‌సభ సమావేశం కాగానే.. నీట్‌తోపాటు ఇతర పరీక్షల ప్రశ్నాపత్రాలు లీకైన ఘటనలపై చర్చను కోరుతూ కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ వాయిదా తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఇతర కార్యకలాపాలను రద్దు చేసి పేపర్ లీకేజీలపై చర్చను చేపడదామని విపక్ష



ఎంపీలు డిమాండ్ చేశారు. దీనిపై స్పీకర్ ఓం బిర్లా స్పందిస్తూ.. ఇటీవల దివంగతులైన 13 మంది మాజీ ఎంపీలకు తొలుత నివాళి అర్పిద్దామన్నారు. నివాళి ముగియగానే విపక్ష ఎంపీలు మళ్లీ తమ డిమాండ్‌ను కొనసాగించారు. నీట్ చాలా ముఖ్యమైన అంశమని, దానిపై చర్చ అవసరమని ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. అయితే, రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరపాలని ఇప్పటికే నిర్ణయించామని, ఆ చర్చలోనే అన్ని అంశాలనూ లేవనెత్తవచ్చని, తగిన సమయం ఇస్తానని స్పీకర్ చెప్పారు. దీనిని అవకాశంగా తీసుకుని నీట్‌పై చర్చ చేసివుంటే లక్ష్యం నెరవేరేది. కానీ ఈ అవకాశాన్ని విపక్షం వృధా చేసుకుంది. సభలో ప్రతిష్టంభన నేపథ్యంలో స్పీకర్ సభను సోమవారానికి వాయిదా వేశారు. రాజ్యసభలోనూ ఇటువంటి గందరగోళమే నెలకొంది. రాష్ట్రపతి ప్రసంగంపై చర్చను పక్కనపెట్టి, ముందుగా నీట్‌పై చర్చిద్దామని విపక్షాలు డిమాండ్ చేశాయి. ఇలా చేయడం విపక్షానికి తగిన పనికాదు. విపక్షం తమ పంతం నెరవేరిందని,

సభ వాయిదా పడిందని అనుకుంటే పప్పులో కాలేసినట్లే. గతంలో లాగా ప్రతిష్ఠంభన కార్యక్రమాలతో ప్రజల సమస్యలకు పరిష్కారం దొరకదు. చర్చలు జరిపి ప్రభుత్వం దిగివచ్చేలా చేయాలి. నిజానికి దేశం ఇప్పుడు అనేకానేక సమస్యలు ఎదుర్కొంటోంది. గత పదేళ్లుగా మసిపూసి మారేడుగాయ చేశారు. రూపాయి విలువ రోజురోజుకూ పతనం అవుతోంది. దేశంలో ఆర్థిక దుస్థితిని పరిశీలించి అడ్డుకట్ట వేసే చర్యలు కానరావడం లేదు. ధరలు మోత మోగిస్తున్నాయి. సగటు కుటుంబానికి నెలకు 50వేలు లేనిదే పూట గడవలేని దుస్థితి నెలకొంది. జిఎస్టీలు తగ్గించడం, ఇన్‌కమ్ టాక్స్ పరిమితి పెంచడం, ఉపాధి రంగాలను బలోపేతం చేయడం వంటి అత్యవసర చర్యలపై కేంద్ర,రాష్ట్రాలు దృష్టి సారించడం లేదు. ఆర్థికంగా దేశాన్ని బలోపేతం చేసే చర్యలపై మోడీ ప్రభుత్వం పెద్దగా పట్టించుకోవడంలేదు. కార్పోరేట్లకు అండగా నిలవడం తప్ప ప్రజలకు అండగా ఉండే చర్యలు కానరావడం లేదు. ప్రజలను కష్టాల కొలిమిలోంచి బయటపడేసే చర్యలు కానరా వడం లేదు. పేదలు మరింత పేదలుగా మారారు. అలాగే మధ్య తరగతి ప్రజలు మరింతగా దెబ్బతిన్నారు. కాయకష్టం చేసుకునే వారికి ధోకా లేకున్నా ఉపాధి, ఉద్యోగ రంగాలు మాత్రం వెక్కిరిస్తున్నాయి. దెబ్బతిన్న రంగాలను గుర్తించి వారిని ఆదుకోవడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి. ప్రధానంగా లోయర్ మిడిల్ క్లాస్ వాళ్లు బాగా దెబ్బతిన్నారు. ఉద్యోగాలు పోయాయి. ఉపాధి దొరకడం లేదు. ఈ వర్గాలను గుర్తించి వారిని నేరుగా ఆదుకునే చర్యలకు ఉపక్రమించాలి. గతంలో ప్రకటించిన ఆత్మనిర్భర భారత్ ఎవరికి మేలు చేసిందో తెలియదు. సర్వే జరిపించి ఉపాధి, ఉద్యోగాలు కోల్పోయిన వారిని గుర్తించి వారికి చేయూతను అందించాలి. అలాగే బ్యాంకులు ఉదారంగా తక్కు వడ్డీలకు రుణాలు ఇచ్చేలా చూడాలి. చిన్నా చితకా వ్యాపారాలు చేసుకునే వారికి ఎలాంటి షరతులు లేకుండా రుణాలు ఇవ్వగలగాలి. అప్పుడే గ్రామీణ ఆర్థికరంగం బలోపేతం అవుతుంది. అసత్యాలు, అర్ధసత్యాలతో ఎప్పటికప్పుడు నెట్టుకురావడం కాక, ప్రజల మనసుల్లో రక్షకులుగా చిరస్థాయి గా నిలిచి పోయేందుకు పాలకులు కృషి చేయాలి. అలాగే ఆర్థికంగా అతిపెద్ద చర్యలకు ఉపక్రమించాలి. ప్రధానంగా ఉపాధిరంగాలను విపరీతంగా ప్రోత్సహించాలి. ప్రజలకు అవసరమైతే వడ్డీలేని రుణాలు ఇవ్వాలి. చిన్నాచితకా వ్యాపారాలు, ఉపాధి అవకాశాలకు ప్రోత్సాహకాలు ఇవ్వనతవరకు దేశ అర్థికస్థితి కుదుట పడదని గుర్తించాలి. ఇవన్నీ కూడా చర్చించడానికి వేదిక లేదు. మోడీ ఏకీకృత సామ్రాజ్యం నిర్మించు కోవడంతో ఆ కోటలోకి ప్రవేశించే ఆస్కారం లేకుండా పోయింది. అందువల్ల ఈ సమస్యలను కేవలం పార్లమెంటులోనే చర్చించేలా విపక్షం పక్కాగా వ్యూహం పన్నాలి. అప్పుడే పార్లమెంటులో ప్రజల సమస్యలు చర్చకు వస్తాయి. అందుకు అనుగుణంగా విపక్షం నడుచుకోవాలి. పార్లమెంట్ స్తంభన అన్న పాతపద్దతులకు దూరంగా ఉంటేనే మేలు.

# ఓటు బ్యాంక్ లక్ష్యంగా నగదు బదిలీలు



- **ఆర్థికస్థితిని దెబ్బతీసిన డబ్బుల పందేరం**
- **జగన్ ఓటుబ్యాంక్ వ్యూహంతో రాష్ట్రం కుదేలు**

అమరావతి,జూన్ 30అక్షరంన్యూస్)

వైఎస్ జగన్మోహన్ రెడ్డి వివిధ పథకాలతో ప్రజలను ఓటుబ్యాంక్‌గా మార్చుకునే యత్నంలో రాష్ట్రాన్ని దివాళా తీయించారు. ఐదేళ్లపాటు యధేచ్ఛగా సాగిన పందేరం ఇప్పుడు ఎపిని కోలుకోకుండా దెబ్బతీసింది. కేవలం తదుపరి అధికారం తనదే కావాలన్న లక్ష్యంతో పథకాలను అమలు చేసినా ఫలించలేదు. అయితే చేసిన నిర్వాకం వల్ల ఇప్పుడు ఎపి ఆర్థికంగా కోలుకోలేని దశకు చేరింది. ఓ వైపు విపక్ష టిడిపిని దెబ్బతీస్తూ, కేసులతో వారి క్యాడర్‌లో భయాలను పెంచడానికి మాత్రమే పోలీస్ వ్యవస్థను, అధికార వ్యవస్థను వాడుకున్నారు. మరోవైపు నేతలపై పలు కేసులను నమోదు చేసిన్న తీరు కేవలం ఓటుబ్యాంకును పదిలం చేసుకునేవిగా ప్రజలు గుర్తించారు. తెలుగుదేశం పార్టీని దెబ్బకొడితే రాజకీయంగా ఎదురు ఉండదన్న భ్రమలో జగన్ బోల్తాపడ్డారు. ఆయా సామాజికవర్గాల మద్దతు తనకు లభించేలా చేసిన విన్యాసాలు పనికి రాకుండా పోయాయి. హామీల అమలు పేరిట ప్రజాధనాన్ని జగన్మోహన్‌రెడ్డి పంచిపెట్టారు. విమర్శలు వచ్చినా జగన్ మాత్రం లెక్క చేయలేదు. ఇది క్విడ్‌ప్రో అని మాజీ ఎంపి ఉండవల్లి అరుణ్ కుమార్ లాంటి వారు టుగానే విమర్శించినా లెక్కచేయలేదు. దీనివల్ల ప్రజలలో తనకు మంచి పేరు వస్తుందన్న ధీమాలో ఆయన రాష్ట్రాన్ని గాడి తప్పించారు. ఇప్పుడు 14 లక్షల కోట్ల అప్పు ఉందని అంటున్నారు. ఇది తీర్చడం అంత ఆషామాషీ కాదు. తెలంగాణలో కెసిఆర్, ఎపిలో జగన్ పోటీపడి అప్పులు చేసి రాష్ట్రాలను గుల్ల చేశారు. విభజన తరవాత ఇలాంటి నేతల కారణంగా రెండు రాష్ట్రాలు పూర్తిగా కుదలేయ్యాయి. ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను గమనించిన వారు. పాలనలో పెద్దగా మార్పు కనిపించకున్నా పథకాల పేరుతో పందేరం సాగించారని విమర్శలు చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉన్నప్పటికీ, పథకాల అమలు విషయంలో వెనకడుగు వేయకపోవడం జగన్మోహన్‌రెడ్డి అనుభవ రాహిత్యానికి, స్వార్థానికి పరాకాష్టగా చూడాలి. పటిష్టమైన ఓటు బ్యాంక్‌ను నిర్మించుకోవడమే ఈ పథకాల అమలు వ్యూహమని రాజకీయ విశ్లేషకులు సైతం అప్పుడే హెచ్చరించారు. కానీ చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా ఇప్పుడు ఎపిలో పరిస్థి ఏర్పడిందని ప్రజలు కూడా అంగీకరిస్తున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉన్నప్పటికీ సమర్థుడైన చంద్రబాబు దీనిని గట్టెక్కించే పనిలో పడ్డారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అనుమతించక పోయినా ప్రజాధనాన్ని పంచిపెట్టే కార్యక్రమాన్ని కొనసాగించాలన్న ఆలోచనలకు దూరంగా ఉండాలి. దివంగత వైఎస్ కూడా ఇలాగే ప్రజల్లో మంచి పేరు సంపాదించారు. అదే ఆయనను ఉమ్మడి ఎపిలో రెండోసారి అధికారంలోకి తీసుకుని వచ్చింది. అయితే అదేపనిగా ఆయన ఎప్పుడూ డబ్బుల పందేరం చేయలేదు. ప్రజల సంక్షేమంతో పాటు అభివృద్ధిని కూడా ముందుకు తీసుకుని వెళ్లారు. పథకాల అమలుతోపాటు సోషల్ ఇంజనీరింగ్ ద్వారా బలమైన ఓటు బ్యాంకును నిర్మించు కోవడానికి జగన్ వేసిన ఎత్తుగడలు ఎలా ఉన్నా ఎపిని కలోలుకోలేని దెబ్బతీసింది. ఉపాధి, ఉద్యోగ రంగాలు దెబ్బతిన్నాయి. పారిశ్రామిక రంగం కుదేలయ్యింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అనుమతించ కపోయినా ప్రజాధనాన్ని పంచిపెట్టే కార్యక్రమాన్ని కొనసాగించారు. తద్వారా ప్రజలలో మంచి పేరు తెచ్చుకోవాలనీ జగన్ భావించారు. కానీ ప్రజలు అసలు విషయం గుర్తించి పాతరేశారు. మరోవైపు కెసిఆర్ మాయలోపడి తెలంగాణలో అమలు చేస్తున్న పథకాలు కాపీ కొడుతూ వచ్చారు. వాస్తవ పరిస్థితిని ముఖ్యమంత్రి జగన్ పట్టించుకోవడం లేదనీ సర్వత్రా విమర్శలు వచ్చినా పెడచెవిన పెట్టారు. జీతాలు చెల్లించడానికి కూడా నిధులు లేకుండా చేసుకున్నారు. వీటన్నింటిని పరిశీలించి పరిష్కరించే బృహత్తర బాధ్యత ఇప్పుడు చంద్రబాబుపై పడింది. ఓ వైపు సంఓఏమం కొనసాగిస్తూనే అభివృద్ధిని పరుగులు పెట్టించాలి. పోలవరం, రాజధాని అమరావతిలను పట్టాలకెక్కించాలి. పారిశ్రామిక పురోగతి సాధించాలి.



# మహాభారత పాత్రల వక్రీకరణ




### కల్కి సినిమాపై ప్రేక్షకుల్లో అసహనం

హైదరాబాద్,జూన్ 30అక్షరంన్యూస్)

సినిమాల్లో కొన్నిసార్లు లాజిక్ ఉండదు. లాజిక్ లేకుండా కథలు సాగుతాయి. అయితే పురాణాల నుంచి తీసుకున్న కథల విషయంలోనూ ఇదే జరుగుతోంది. కల్కి విషయంలోనూ ఇదే జరిగింది.ఈ సినిమా తీయడానికి తనకి భారతీయ పురాణాలు స్ఫూర్తి అని చెప్పారు దర్శకుడు నాగ్ అశ్విన్ పలు సందర్భాల్లో. ఈ సినిమా కథ మొదలవడం ద్వాపరయుగంలో మహాభారత సంగ్రామం అయిన తరువాత శ్రీకృష్ణుడు, అశ్వద్దామకి శాపం ఇస్తాడు. అలాగే అశ్వద్దామ చేసిన పాపం పోవాలంటే కలియుగంలో కల్కిగా పుడతాను, అప్పుడు నువ్వు ఆ బిడ్డని కాపాడాలి అని కూడా చెప్తాడు కృష్ణుడు. ఇక కథ కలియుగంకి వస్తుంది.

దీపికా పదుకోన్ గర్భంలో పెరుగుతున్న బిడ్డ కల్కి అవతారమని అశ్వద్దామ (అమితాబ్ బచ్చన్) ఆ బిడ్డని కాపాడటానికి సర్వప్రయత్నం చేస్తూ ఉంటాడు. చివర్లో విలన్స్ పైచేయిగా అనిపించినప్పుడు భైరవ పాత్రలో వున్న ప్రభాస్‌ని కర్ణుడిగా చూపించి, అశ్వద్దామకి సహాయం చెయ్యడానికి వస్తాడు. అదే సమయం లో కురుక్షేత్ర యుద్ధంలో కర్ణుడితో యుద్ధం చేస్తున్న అర్జునుడు కర్ణుడు ధాటికి తట్టుకోలేక అతని రథం కొంచెం వెనక్కి వెళుతుంది, ఎందుకంటే కర్ణుడి ప్రభావం తట్టుకోలేక అర్జునుడు వెనకడుగు వేసినట్టుగా చూపిస్తారు. ఈ సినిమా చూసి బయటకి వచ్చిన ప్రేక్షకులకి మాత్రం ఇది మింగుడు పడటం లేదు. ఎందుకంటే కర్ణుడు, అశ్వద్దామ ఎక్కడ స్నేహం కలిపారు, ఏ భారతంలో చెప్పారు? అలాగే అర్జునుడిపై కర్ణుడిని గొప్ప వీరుడుగా చూపించాడు. ఇది కూడా భారతంలో ఎక్కడ వుంది? మరి ఏ పురాణాలు నాగ్ అశ్విన్ చదివారు అని బయటకి వచ్చిన ప్రేక్షకులు బుర్రలు బద్దలు కొట్టుకుంటున్నారు. మహాభారతంలో కర్ణుడు గొప్ప వీరుడే, కానీ అర్జునుడి కన్నా కాదు. కర్ణుడు ఎంత గొప్ప దానాలు చేసినా, గొప్ప వీరుడైనా అధర్మంవైపు వుండి యుద్ధం చేశాడు. అలాగే అర్జునుడి చేతిలో కురుక్షేత్రం కన్నా ముందు చాలాసార్లు ఓడిపోయాడు. అనేక సందర్భాల్లో కర్ణుడిపై అర్జునుడిదే పైచేయి అవుతుందన్నది మహాహభారత కథ. కర్ణుడు ఓడిపోతూ ఉంటాడు, అంతేకానీ కర్ణుడు ఎప్పుడూ గెలవలేకపోయాడు. ఇక కర్ణుడికి గురువైన ద్రోణాచార్యుడుపై కూడా గురుభక్తి లేదు. ఎన్నోసార్లు ద్రోణాచార్యుడుని అధిక్షేపించాడు కర్ణుడు, అశ్వద్దామకి కూడా అందుకే కర్ణుడు అంటే పడదు. కర్ణుడు మాటలు విని దుర్యోధనుడు పాడైపోతున్నాడు అని అశ్వద్దామ కూడా ఎన్నోసార్లు హెచ్చరించాడు. అందువలన అశ్వద్దామకి, కర్ణుడికి స్నేహం ఎక్కడా వున్నట్టుగా భారతంలో లేదు. అశ్వద్దామకి పాండవులపై కోపం ఎప్పుడు వచ్చిందంటే, తన తండ్రి ద్రోణాచార్యుడని అన్యాయంగా చంపారని అతను భావించాడు. దృష్టద్యుమ్నుడు కత్తితో ద్రోణాచార్యుడు తల నరుకుతాడు, అది చూసి అశ్వద్దామ పగ పెంచుకుంటాడు. అయితే ఎక్కడా కూడా కర్ణుడికి, అశ్వద్దామకి స్నేహం ఉందని మాత్రం చెప్పలేదు. అలాగే అర్జునుడు కన్నా కర్ణుడు ఎందులోనూ సమానుడు కాదు. మరి నాగ్ అశ్విన్ ఎక్కడ పురాణాలూ చదివాడో అర్థం కావటం లేదని ప్రేక్షకులు తలలు పట్టుకుంటున్నారు. అర్జునుడిపై కర్ణుడిని ధీరోదాత్తముగా చూపించడం ప్రేక్షకులకి ఒక పట్టాన మింగుడు పడటం లేదు.

# సినిమాటిక్ యూనివర్స్ చిత్రాలపై ఆసక్తి

### తదుపరి మువందుంటానన్న శంకర్



హైదరాబాద్,జూన్ 30అక్షరం న్యూస్)

పాన్ ఇండియాలానే 'సినిమాటిక్ యూనివర్స్' పదం చిత్ర పరిశ్రమలో ఇప్పుడు ఎక్కువగా వినిపిస్తోంది. ఓ సినిమా కథా ప్రపంచాన్నో, అందులోని పాత్రలనో మరో సినిమాలో కొనసాగించడమే యూనివర్స్. హాలీవుడ్‌లో మొదలైన ఈ ట్రెండ్‌ను బాలీవుడ్, కోలీవుడ్, టాలీవుడ్ ఫాలో అవుతున్నాయి. ఆ కాన్సెప్ట్‌ను దక్షిణాది చిత్ర పరిశ్రమకు పరిచయం చేసిన క్రెడిట్ దర్శకుడు లోకేశ్ కనగరాజ్÷-కు దక్కుతుంది. 'ఖైదీ' (2019), 'విక్రమ్' (2022) సినిమాలు ఆ కోవకు చెందినవే. 2008లోనే ఆ సాహసం చేయాలని ప్రయత్నించారు డైరెక్టర్ శంకర్. కానీ, అది కార్యరూపం దాల్చలేదు. 'రోబో' చిత్రీకరణ సమయంలో సినిమాటిక్ యూనివర్స్ ఆలోచన వచ్చిందని శంకర్ ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. 'భారతీయుడు', 'ఒకే ఒక్కడు', 'శివాజీ'లోని హీరోల పాత్రలను కలుపుతూ ఓ ప్రాజెక్టు తీయాలనే ఆసక్తి కలిగింది. వెంటనే తన అసిస్టెంట్ డైరెక్టర్లను పిలిచి ఆ విషయం చెప్పా. ఏం సమాధానం ఇవ్వకుండా నవ్వారు. అది వారికి నచ్చలేదని అర్థం చేసుకున్నా. తర్వాత కుటుంబ సభ్యులు, స్నేహితులకు వివరించా. వారి నుంచీ ఆశించిన స్పందన రాలేదు. వారంతా సపోర్ట్ చేయకపోవడంతో తనఆలోచనే కరెక్ట్ కాదేమోనని ఊరుకున్నా. కొన్నాళ్ల తర్వాత 'అవెంజర్స్' మూవీ చూశాక.. 'భవిష్యత్తులో మీకు కొత్త తరహా కాన్సెప్ట్‌లతో సినిమా తీయాలనిపిస్తే వెంటనే తీసేయండి. లేదంటే ప్రపంచంలో ఎవరో ఒకరు తీసేస్తారు' అని నా అసిస్టెంట్లకు చెప్పా' అని తన తాజా చిత్రం 'భారతీయుడు 2' ప్రచారంలో భాగంగా పాల్గొన్న ఓ ఇంటర్వ్యూలో శంకర్ వివరించారు. ఒకవేళ ఆయన అనుకున్నది సాధ్యమై ఉంటే 'శంకర్ సినిమాటిక్ యూనివర్స్' ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో ఫస్ట్ యూనివర్స్‌గా నిలిచి ఉండేది. ఆ మూడు సినిమాలు, అందులోని కథానాయకుల పాత్రలు ప్రేక్షకులపై మంచి ప్రభావం చూపిన సంగతి తెలిసిందే.

## క్రికెట్ గెలుపు...చిన్నారుల సంబరాలు



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) జూన్ 30 అక్షరం న్యూస్:** క్రికెట్ లో ప్రపంచ విశ్వ విజేతగా ఇండియా నిలవడం పట్ల రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో ఆదివారం చిన్నారులు సంబరాలు జరుపుకున్నారు. అండర్-14 ఎస్.జీ.ఎఫ్ కెప్టెన్ పల్లె.సాక్షిత్ రావు ఆధ్వర్యంలో చిన్నారులు కేక్ కట్ చేసారు. టీ-20 లో ప్రపంచ ఛాంపియన్ లు గా భారత్ నిల్వడం పట్ల టపకాయలు కాల్చి సంబరాలు చేసుకున్నారు.

## ఆహారం అలవాట్లు మార్చుకోవాలి

**- ప్రకృతి ఆహారం అలవాటు చేసుకోవాలి**
**- ఉచిత డైట్ తో సంపూర్ణ ఆరోగ్యం**
**- మీమాంస చైర్మన్ డాక్టర్ శివకుమార్**





**నాగర్ కర్నూల్ జిల్లా/ తెలకపల్లి/ జూన్ 30(అక్షరం న్యూస్):** ప్రతి ఒక్కరూ కృత్రిమ ఆహారం అలవాట్లు వదిలి ప్రకృతి ఆహారం వైపు మల్లాలని దాంతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చునని మీమాంస స్పిరిచువల్ మరియు న్యాచురల్ రిసార్ట్ మేనేజింగ్ చైర్మన్ మరియు నిర్వాహకులు డాక్టర్ శివకుమార్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని గౌరెడ్డి పల్లి గ్రామం సమీపంలోని రిసార్ట్ లో నిరుద్యోగ యువకులకు, ప్రజలకు ప్రకృతి హారంతో రోగాల నివారణ మరియు నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు అనే అంశంపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తి నిత్య జీవితంలో ఆహారపు అలవాట్లు మారిపోయి ఎటువంటి పనులు చేయకుండా ప్రకృతి వైపు ఆలోచించకుండా యాంత్రికరణ పద్ధతిలో ప్రాచత్య సంస్కృతికి అలవాటు పడి రోగాల బారిన పడుతున్నారని ఆయన అన్నారు .దీనిని రూపుమాపేందుకు ప్రాకృతిక ఆహారపు అలవాట్ల వైపుకు మళ్లించేందుకు ప్రజలను చైతన్యం చేసేందుకు ఉచితంగా ఆరోగ్య నియమాలను, ప్రకృతిక ఆహారం అందించి సాధ్యమైనంతవరకు తమ వంతు సహకారాన్ని మీమాంస ద్వారా అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మీ మాంస నిర్వాహకులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉర్దూఘర్ అధ్యక్షులు నయీమ్ ఖురేషి ఆధ్వర్యంలో తెలంగాణ తొలి దశ ఉద్యమకారులకు సన్మానం



**భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/కొత్తగూడెం/జూన్30/అక్షరం న్యూస్ :** తొలి దశ ఉద్యమకారులను రాష్ట్ర కాంగ్రెస్ మైనారిటీ నాయకులు ఉర్దూఘర్ అధ్యక్షులు నయీమ్ ఖురేషి ఘనంగా సన్మా నించిచారు. 1969 తెలంగాణ తొలి ఉద్యమానికి బీజం వేసి ఉద్యమాన్ని పెద్ద ఎత్తున నడుపిన అ నాటి ఉద్యమకారుల్ని సత్కరించారు . ఈ సందర్భంగా నయీం ఖురేషి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం 15 ఆగష్టు 1947 కు వచ్చి నప్పటికీ మన తెలంగాణ కు నిజాం సర్కార్ నుంచి విముక్తి 17 సెప్టెంబర్ 1948 లో రావడం జరిగిందని అనంతరం 1950 నవంబర్ 1 న, ఆంధ్రా ప్రదేశ్ గ ఏర్పడిన తర్వాత తెలంగాణ చాలా నష్టపోవటం జరిగిందని అన్నారు. తొలి తెలంగాణ ఉద్యమం కేటీపీస్ పాల్వంచ లో 1968 జులై 1న టి.ఆర్.సి ద్వార 1400 ఉద్యోగాలున్న కేవలం తెలంగాణ వాళ్లకు 200 ఉద్యోగాలు కేటాయించి నప్పుడు కృష్ణ అనే కేటీపీస్ లో సాధారణ కార్మికుడు నిరాహార దీక్ష ద్వార ఉద్యమం నిర్వహించడని తొలత ఉద్యోగులు, విద్యార్థులు, మేధావులు, రాజకీయ నాయకులు ఉద్యమం కోన సాగించి నప్పటికీ 2012 సకల జనుల సమ్మె ద్వార మన తెలంగాణ పోరాడి సాధించుకు న్నమ్మన్నారు. ఉద్యమకారుల కోసం గత ప్రభుత్వం ఏది చేయలేదన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు పించిను 5 వేలు, ఇల్లు లేని వారికి ఇంటి స్థలము, ఆరోగ్యశ్రీ కార్డు, ఫ్రీ బస్సు పాస్, ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసినారు. ఈ కార్యక్రమంలో ఉర్దూఘర్ కార్యదర్శి మహమ్మద్ షరీఫ్, కోశాధికారి జావీద్ సతె, సీనియర్ కాంగ్రెస్ మైనారిటీ టౌన్ ప్రెసిడెంట్ మొహమ్మద్ జానీ పాషా,ఏ.ఎస్. జె మాజీ అధ్యక్షులు అమీర్ ఖాద్రి, బాబు జానీ, దుమ్ముడి నాగేశ్వర్ రావు, లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం



**రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/జూను30 (అక్షరం న్యూస్):** గంభీరావుపేట మండల కేంద్రంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంగళపల్లి శిరీష కి రెండు లక్షల 50 వేల రూపాయలు ఎల్ఓసి ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హామీద్ అద్వారంలో ఆ కుటుంబానికి అందించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు హమీద్ మాట్లాడుతూ స్థానికంగా ఉన్న ఎమ్మెల్యే కేటీఆర్ గెలిచిన తర్వాత నియోజకవర్గంలో ఎవరికి ఏ అవసరం ఉన్న వారికి వారంలో మూడు రోజులు ప్రజలకి కేటాయిస్తానని వారి సమస్యలకు పరిష్కారం చేస్తా నియోజకవర్గంలోనే తిరుగుతా అని చెప్పిన వారు మండలంలో ఈ గ్రామానికి వచ్చిన దాఖలు లేవన్నారు ఈరోజు ఈ నియోజకవర్గంలో ఎవ్వరికీ ఎలాంటి సమస్యలు వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి నేనున్నానంటూ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను పట్టించుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పాపా గారి రాజాగౌడ్,మండల అధ్యక్షుడు హమీద్,జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రారెడ్డి, సీనియర్ నాయకులు ఓరిగంటి నర్సింలు,ఏడ పోయిన ప్రభాకర్,లక్కం నాంపల్లి,ఎండి యాదుల్లా,నుస్రత్,బంగ్లా రాజు గౌడ్,చందర్ గౌడ్,గంగి సామి, దేవానంద్,దుశెట్టి శేఖర్,కిషన్,గుడి కాడి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ ఆవరణలో మొక్కలు నాటిన భక్తులు

**- ప్రకృతి ఆరాధన విశేష ఆరోగ్యం**



**నాగర్ కర్నూల్ జూన్ 30(అక్షరం న్యూస్):** కాలానుగుణంగా ప్రకృతిని ఆరాధించడం,పూజించడం తో భక్తులకు విశేష రేట్ల పుణ్యఫలితం లభిస్తుందని పాలెం అభయ ఆంజనేయస్వామి ఆలయ ప్రధాన అర్చకులు వెల్దండ సురేష్ శర్మ అన్నారు. బిజినపల్లి మండల పరిధిలోని పాలెం గ్రామంలోని వ్యవసాయ యూనివర్సిటీ కళాశాల ముందు వెలిసిన శ్రీ అభయ ఆంజనేయస్వామి దేవాలయంలో ఆదివారం ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ సభ్యులు కన్నా రెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో భక్తులచే మొక్కలు శాస్త్రోక్తగా నాటారు. దేవత మొక్కలైనా బిల్వము,సత్యనారాయణ మొక్కలు, అరటి,మేడి, పనస,తమల పత్రము,మందార, గన్నేరు,తులసి మొక్కలతోపాటు గులాబీ కరివేపాకు విత్తనాలను వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు ఆలయ ప్రాంగణంలోని తోటలో నాటారు,వృక్షాలకు జలాఅభిషేక పూజలు,సుగంధ ద్రవ్య, ఫలరస,విభూతి అభిషేక పూజలు హనుమాన్ గురు స్వామి వెలుగు లక్ష్మణ్ ఆధ్వర్యంలో భక్తులచే నిర్వహించారు. ప్రకృతిని ఆరాధిస్తే విశేష పుణ్యఫలం ఆరోగ్యం ప్రాప్తిస్తుందన్నారు. మొదటగా స్వయంగా జిల్లేడు చెట్టుకు వెలిసిన అర్కగణపతికి పంచామృత,జల,విభూతి సుగంధ ద్రవ్య,గరక లతో భక్తులచే అభిషేక పూజలు చేశారు. బిల్వ వృక్షం కింద పరమశివుడు నందీశ్వర స్వామికి అభిషేకాలు చేశారు. వచ్చిన భక్తులచే సామూహికంగా జలాభిషేక పూజలు,ప్రదక్షిణాలు నిర్వహించారు. ఒక్కొక్క దేవత వృక్షాలను పూజించడం,వృక్షాల ద్వారా వెలువడే ఆక్సిజన్ ను స్వీకరించడం ఆరోగ్యప్రదాయమని అన్నారు. ప్రతి ఆదివారం ఉదయం 9గంటల నుండి సాయంత్రం వరకు విశేషంగా పూజలు,ప్రదక్షిణలు నిర్వహిస్తారని తెలిపారు. స్వాముల్వరికి,వృక్షాలకు నివేదించిన ప్రత్యేక నైవేద్యాలను భక్తులకు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కే రామచంద్రారెడ్డి,అర్చకులు విటల్,వినయ్,వెలుగు లక్ష్మణ్, జై గౌడ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు సోమ ప్రగతి గౌడ్,విశ్వకర్మ మహిళా కమిటీ జిల్లా సభ్యులు సుధారాణి, ప్రసాద ధాత బొందలపల్లి శివమ్మ,జ్యోతి,పోలీస్ శ్యాంసుందర్,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బొగ్గు బావులను ప్రైవేటు పరం చేస్తే ఊరుకునేది లేదు

**- టీబీజీకేఎస్ ఆర్జి-3 ఇంచార్జ్ పింగిలి సంపత్ రెడ్డి**
**- జులై ఒకటో తేదీ నుంచి గనులపై ధర్నాలు**



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూన్ 30 అక్షరం న్యూస్:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి బొగ్గు బావులను ప్రైవేటు పరం చేస్తే ఊరుకునేది లేదని టీబీజీకేఎస్ ఆర్జి 3 డివిజన్ ఇన్చార్జ్ పింగిలి సంపత్ రెడ్డి అన్నారు. ఆదివారం రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ముద్దసాని రఘువీరారెడ్డి భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలకు ఉపాధి కల్పించే అతిపెద్ద సింగరేణి సంస్థను కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం కలిసి దొంగ నాటకాలతో ప్రైవేట్ పరం చేసే విధంగా ముందుకు వెళ్తున్న తరుణంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం మరియు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సింగరేణి బొగ్గు గనులలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేసి ఆందోళన కార్యక్రమాల్లోనూ కార్మికులను భాగస్వామ్యం చేస్తూ ఈ సింగరేణి సంస్థను ప్రైవేటుపరం కాకుండా కాపాడుకోవడం కోసం ఈరోజు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలకు పిలుపునివ్వడం జరుగుతున్నది. జూలై ఒకటవ తేదీ నాడు గని మేనేజర్లకు మెమోరాండం ఇస్తూ నల్ల బ్యాడ్జీలతో నిరసన మూడు తారీకు నాడు గనుల మీద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మల దహనం ఆరవ తారీఖు నాడు జీఎం కార్యాలయాల ముందు ధర్నా మెమోరాండం మరియు తొమ్మిదో తారీఖు నాడు రామగుండం పారిశ్రామిక ప్రాంతమైన గోదావరిఖనిలో మహా ధర్నానిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాల్గొంటారని అన్నారు. కావున పార్టీ యూనియన్ నాయకులు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం నూతనంగా సెంట్రల్ కంపెనీ ని నియమించినందుకు టీబీజీకే అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డికి, చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపు కృష్ణ కి, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. యూనియన్ బలోపేతానికి తమ వంతుగా కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి,కేశవరావు, ఈసంపల్లి రమేష్, శ్రీకాంత్ రావు, రమేష్, జి శ్రీనివాస్, సమ్మయ్య, వి వెంకటేశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రామాల లక్ష్మణ్ 19 వ.వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్





**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జూన్ - 30 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలో రొమాల లక్ష్మణ్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రొమాల లక్ష్మణ్ 19 వ వర్ధంతి వేడుకలు, స్మారక అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమనికి ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు..ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలు అర్పించారు. అనంతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూకలమర్రి గ్రామంలోని పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించి వారికి క్యాష్ బహుమతి ప్రధానం చేశారు.. కళాకారులను సన్మానించి, డప్పు కళాకారులకు డప్పులను ప్రదానం చేశారు. వారు మాట్లాడుతూ రోమాల లక్ష్మణ్ పౌండేషన్ వారి ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. తన తండ్రి ఆలోచనలను ముందుకు తీసుకుపోవడానికి ఫౌండేషన్ ఏర్పాటు చేసి వివిధ సేవ మార్పుల ద్వారా సేవ చేస్తున్న రోమల ప్రవీణ్ అభినందించారు. ప్రభుత్వం తరుపున ప్రజలకు సేవలు అందిస్తున్నప్పటికీ వివిధ మార్గాల ద్వారా ఫౌండేషన్ సభ్యులు సేవ కార్యక్రమాలు కొనసాగించడం పట్ల అభినందనలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ప్రజా సంక్షేమం ధ్యేయంగా పని చేస్తుందన్నారు...దాట్లో భాగంగా మహిళాలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం కల్పించామని,ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంచడం,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్,రెండు లక్షల వరకు రైతు రుణమాఫీ చేయడం జరుగుతుందన్నారు. గతం నుండి ఈ ప్రాంతంతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.. రానున్న రోజుల్లో ఫౌండేషన్ ద్వారా మరిన్ని కార్యక్రమాల ద్వారా ముందుకు పోవాలని సూచించారు.

# మహిళలపై దాడిని ఖండిస్తూ ప్రజా సంఘాల నిరసన



**- భూ మాఫీయా దౌర్జన్యాలను, దందా లను వ్యతిరేకించాలని డాక్టర్ కె వి . కృష్ణారావు పిలుపు..**

**ఖమ్మం /తల్లాడ జూన్ 30 (అక్షరంన్యూస్):** భూమికి సంబంధించిన వివాదం కోర్టు పరిధిలో ఉండగా కొందరు భూ మాఫీయా గా తయారై స్థలం తమదేనంటూ ఆ భూమిలో ప్రవేశించి, అక్కడున్న మహిళలపై దౌర్జన్యం , పాశవిక దాడి చేయడానికి ఖండిస్తూ ఆదివారం జిల్లా పరిషత్ సెంటర్ లో పలు ప్రజా సంఘాలు నిరసన ప్రకటించాయి. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక , వీర నారీమణుల ఆశయ సాధన సమితి , మహాత్మ జ్యోతిబా పూలే ఐడియాలజీ సొసైటీ బాధ్యులు ఈ నిరసన కార్యక్రమాల్లో పాల్గొని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె వి. కృష్ణారావు మాట్లాడుతూ మహిళలపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. ఒక స్థల వివాదం కోర్టు పరిధిలో ఉండగా ఇరుపక్షాలు ఆ స్థలంలో ప్రవేశించకూడదని , కోర్టు తుది తీర్పు వచ్చేవరకు ఉండకుండా వాసిరెడ్డి శ్రీనివాస్ మరి కొందరు ఆ స్థలంలో ప్రవేశించి , ఈ స్థలం తమదేనంటూ మహిళలపై దాడికి దిగటం హేయమైన చర్య అన్నారు. ఇలా ఒకసారి కాకుండా పలుసార్లు కూడా దాడులకు పాల్పడటం గమనిస్తుంటే కొంతమంది స్థానిక అధికారుల అండదండలు ఉన్నట్లు కనిపిస్తుందనీ ఆరోపించారు. ఖమ్మం నగరంలో ఒక భూ మాఫియా కొత్తగా తయారై భూ దందాలకు పాల్పడుతున్నట్లుగా ఈ ఉదంతం స్పష్టం చేస్తుందన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాదు వలె ఖమ్మం నగరంలో కూడా భూ మాఫియా తయారైందని , అధికారులు దీనిపై దృష్టి సారించకుండా వదిలి వేస్తే ప్రభుత్వ భూములను కూడా ఈ మాఫియా కబ్జా చేయడం ఖాయమన్నారు. ఈ స్థలం తమదే అని అంటున్న వాసిరెడ్డి శ్రీనివాస్ ఇందులో రాజకీయ నాయకులను లాగడం ఎందుకని ప్రశ్నించారు. రాజకీయ నాయకులు కూడా వాస్తవాలను పరిశీలించకుండా గుడ్డిగా ఒక వ్యక్తిని నమ్మడం సమాజ సం కాదన్నారు. కోర్టు, పోలీసుల వ్యవస్థ ఉండగా క్రిమినల్స్ తరహాలో వాసిరెడ్డి శ్రీనివాస్ వంటి వ్యక్తులు చట్టాన్ని తమ చేతులు తీసుకోవడం ఏమాత్రం భావ్యం కాదన్నారు. పదేపదే ఈ విధమైన దౌర్జన్యాలకు పాల్పడితే క్షమించేది లేదని , ప్రజాస్వామ్య బద్ధంగానే తాము ఈ సమస్యను ఎదుర్కొంటామని , దీనిపై మరింత ఆందోళన కార్యక్రమాలను తలపెడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు బద్రు నాయక్ ,మహాత్మ జ్యోతిబా పూలే ఐడియాలజీ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు పేల్లూరి విజయకుమార్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు బాలిని భాస్కర్ రెడ్డి , దొడ్డ శ్రీనివాస్ రెడ్డి , బాధితులు చేపూరి సంధ్యారాణి , శ్రావణి , నైనీషా, మలీదు నవజ్యోత్ , వీర నారి మణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి , జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడాల ఝాన్సీ , ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు పగిడిపల్లి నాగేశ్వరావు, రవీందర్ నాయక్ , మహిళా నాయకురాలు అనంత లక్ష్మి , ధనలక్ష్మి, స్వరూప ,చంద్రకళ, జయ, మరియ కుమారి ,జ్యోతి, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.



# పెద్దయ్య, చిన్నయ్య గుట్టపై బోనాల పండుగ




**జ్యోతి నగర్ జూన్ 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రామగుండం నియోజకవర్గ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నూతన విద్యుత్ కేంద్రాలను నెలకొల్పుతామని రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం జయ్యారం గ్రామ పంచాయితీ పరిధిలోని పెద్దయ్య,చిన్నయ్య గుట్ట పై ఆదివారం ఘనంగా బోనాల పండుగ నిర్వహించారు. కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ దంపతులు పాల్గొని పాండవుల విగ్రహాలతో కొలువైన ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జరిగిన బోనాల జాతరలో పాల్గొని అమ్మవారికి బోనం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ..పంచ పాండవుల ఆశీస్సులతో రామగుండం నియోజకవర్గ ప్రజలకు సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుడిని వేడుకున్నారు.

# పర్యావరణ పరిరక్షణకు కృషి చేయండి..




**- తల్లి పేరిట ఓ మొక్క నాటండి**
**- తిమ్మాపూర్ మండలంలో ప్రధాని మన్ కి బాత్ వీక్షణ**
**అనంతరం కేంద్రమంత్రి బండి సంజయ్**

**కరీంనగర్, తిమ్మాపూర్ జులై 01 (అక్షరం న్యూస్):** భారత ప్రధాని నరేంద్ర మోడీ మన్ కీ బాత్ సందర్భంగా పర్యావరణం, మొక్కలు నాటడంపై ప్రధానంగా మాట్లాడారని, తల్లికి ఉన్న అత్యున్నత స్థానాన్ని గొప్పగా వివరించారని , అమ్మ పేరు మీద ఓ చెట్టు నాటాలని ప్రధాని పిలుపునిచ్చిన నేపథ్యంలో ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా తల్లి పేరిట ఓ మొక్క నాటాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం రోజున కేంద్రమంత్రి బండి సంజయ్ తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో ప్రధాని నరేంద్ర మోడీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని స్థానిక నివాసి నోముల వీరేశం ఇంట్లో వీక్షించారు. మన్ కీ బాత్ ప్రోగ్రాంను ఉద్దేశించి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత నరేంద్ర మోడీ మన్ కీ బాత్ లో మాట్లాడారని, మోడీ 3.0 లో ఇది111వ తొలి మన్ కి బాత్ అన్నారు. దాదాపు నాలుగు నెలల అనంతరం ఈ కార్యక్రమం ద్వారా జాతిని ఉద్దేశించి ప్రధాని ప్రసంగించారని, ఇందులో పలు కీలక అంశాల్ని ప్రధాని ప్రస్తావించారన్నారు. ప్రపంచంలో అత్యంత విలువైన సంబంధం పర్యావరణానికి ఉందని, పేద ధనిక అనే తేడా లేకుండా పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన బాధ్యతను ప్రధాని మోడీ గుర్తు చేశారని, అందుకోసమే తల్లి పేరిట మొక్కలు నాటే కార్యక్రమానికి ఆయన పిలుపునిచ్చారన్నారు.
యోగ దినోత్సవ ప్రాముఖ్యత గురించి ప్రధాని మోడీ అనేక విషయాలను తెలియజేశారన్నారు. అలాగే కేరళ లో తయారవుతున్న ప్రత్యేకమైన గొడుగుల గురించి ప్రస్తావించారని, కేరళ సంస్కృతిలో గొడుగులకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని, అనేక సాంప్రదాయాలు ఆచారాలలో గొడుగులు ఒక ముఖ్య భాగం అని, ఇలాంటి గొడుగులను గిరిజన సోదరీమణులు తయారు చేస్తారని, దేశవ్యాప్తంగా ఈ గొడుగులకు మంచి డిమాండ్ ఉందనే విషయాన్ని ప్రధాని మోడీ ఈ సందర్భంగా తెలియజేశారన్నారు.
ఆల్ ఇండియా రేడియో సంస్కృత బుల్ టెన్ జూన్ 30 వ తేదీతో 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో ప్రధాని మోదీ శుభాకాంక్షలు తెలియజేశారని, అలాగే జూన్ 30వ తేదీ గిరిజన సోదర సోదరీమణులకు ముఖ్యమైన రోజు అని ఆరోజును హాలిడేగా జరుపుకుంటారని , ఆరోజు ప్రత్యేకత గురించి ప్రధాని మోడీ సమగ్ర సమాచారాన్ని తెలియజేశారన్నారు.టి 20 ప్రపంచ కప్ చారిత్రక విజయంపై ప్రధాని మోడీ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ భారత జట్టుకు శుభాకాంక్షలు తెలిపారని , టోక్యో ఒలంపిక్స్ లో దేశ క్రీడాకారుల ప్రదర్శన ప్రతి భారతీయుడి హృదయాన్ని గెలుచుకున్న విషయాన్ని మోడీ ఈ సందర్భంగా ప్రస్తావించారన్నారు.

# దేశాన్ని ఆర్థికంగా దెబ్బ తీసే మోడీ విధానాలు..




**ఖమ్మం/ తల్లాడ జూన్ 30 (అక్షరంన్యూస్):** నూతన ఆర్థిక విధానాలు ఫలితంగానే నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకాయి అని సీపీఎం పార్టీ ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్ పేర్కొన్నారు ఆరోపించారు.ఆదివారం సుందరయ్య భవన్ లో జరిగిన పార్టీ టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న రెండు రోజులు రాజకీయ శిక్షణా తరగతుల్లో భాగంగా నూతన ఆర్థిక విధానాలు-ప్రజలపై భారాలు అనే అంశంపై ఆయన క్లాస్ బోధించారు. ప్రపంచ బ్యాంకు సంస్కరణలను వేగవంతంగా మోడీ ప్రభుత్వం అమలు చేస్తుంది అని, ఈ నూతన సంస్కరణలు ఫలితంగా ప్రజలపై ఆర్థిక భారాలు పెరుగుతాయి అని విమర్శించారు.పెట్రోల్ , డీజిల్, గ్యాస్ , ఇతర వస్తువుల ధరలు విపరీతంగా బిజెపి పాలనలో పెరిగాయి అని విమర్శించారు.భారత దేశంలో మూడవ సారి బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది అని, ఇక ప్రజా సమస్యలు పరిష్కారం చెయ్యకుండా నిత్యం మతల మధ్య చిచ్చు పెట్టే పనిలో వుండటం వల్ల, మతోన్మాదం పెరిగి దేశం అంతా అల్లకల్లోలం కావడం ఖాయమని ఆందోళన వ్యక్తం చేశారు. %=ూా% సిద్ధాంతము ప్రకారము మతాలు మధ్య రాజకీయ చిచ్చు పెట్టి దేశంలో అశాంతి వుండే విధంగా %=ూా% ప్రయత్నం చేస్తుంది అని ఆరోపించారు. బీజేపీ , %=ూా% ఈ రెండు కవలు పిల్లలు అని, %=ూా% ఆదేశాలు మేరకు మైనార్టీలపై దాడులు చేస్తున్నారు అని ఆరోపించారు. బిజెపి దేశంలో మూడవ సారి సారి అధికారంలోకి వచ్చిన తర్వాత మతోన్మాదం విపరీతంగా పెరిగింది అని ఆందోళన వ్యక్తం చేశారు. మనిషి ఏమి తినాలో, ఏ బట్టలు వేసుకోవాలో బిజెపి నేతలు చెప్పడం హాస్యాస్పదంగా ఉంది అన్నారు. హిందువులు పేరుతో మత రాజకీయాలు చేస్తూ హిందువులపై అదనపు ఆర్థిక భారాలు మోపడం ఏమిటి అని ప్రశ్నించారు. ప్రతి ఎన్నికల సమయంలో భావోద్వేగాలను రెచ్చగొట్టే పనిలో బిజెపి నేతలు వున్నారు అని విమర్శించారు. ఒక పక్క నూతన ఆర్థిక విధానాలతో దేశంలో సంక్షోభం ఏర్పడింది అని, మరోవైపు ప్రజలు ఉద్యమాల్లోకి రాకుండా మతాన్ని ముందుకు తెచ్చి దేశ ప్రజలతో బిజెపి నేతలు ఆటలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. రాబోయే కాలంలో మోడీ అనుసరిస్తున్న ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా జరగబోయే ప్రజా ఆందోళనలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్, పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, మాజీ కౌన్సిలర్ నర్రా రమేష్, నాయకులు డి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై కార్యకర్తలు పనిచేస్తే పార్టీ బలపడుతుంది..




**- ప్రజా సంఘాల ద్వారా ప్రజా సంబంధాలను బలోపేతం చేసుకోవాలి..**
**- సిపిఐ(ఎం) వైరా మండల రాజకీయ శిక్షణా తరగతుల్లో భూక్యా వీరభద్రం...**

**ఖమ్మం/ వైరా జూన్ 30 (అక్షరంన్యూస్):** కమ్యూనిస్టు కార్యకర్తలు, పార్టీ సభ్యులు ప్రజల సమస్యలపై పనిచేస్తే కమ్యూనిస్టు పార్టీ బలోపేతం అవుతుందని, ప్రజా సంఘాల ద్వారా ప్రజా సంబంధాలను బలోపేతం కొరకు కార్యకర్తలు, సభ్యులు కృషి చేయాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం పార్టీ శ్రేణులకు ... వీరభద్రం బోధించారు. కమ్యూనిస్టు పార్టీల నాయకత్వనా అనేక పోరాటాలు చేసిన ఫలితంగా ప్రజల హక్కులు కాపాడబడ్డాయని, సమస్యలు పరిష్కారానికి కృషి జరిగిందని గుర్తు చేశారు. భవిష్యత్తులో ప్రభుత్వాలు ఇచ్చిన హామీల అమలు కొరకు ప్రజలందరినీ సమీకరించి పనిచేయాలని, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజాసంఘాల నిర్మాణం ద్వారా విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లి పార్టీ బలోపేతానికి సభ్యులందరూ కృషి చేయాలని కోరారు. ఆర్థిక విధానాలు- వాటి ప్రభావం అంశంపై పార్టీ నాయకులు మంద సైదులు బోధించారు. దేశంలో ఆర్థిక అసమానతలు పెరిగిపోవడానికి ... కమ్యూనిస్టులు బలపడాలని కోరారు. ఈ రాజకీయ తరగతులకు ప్రిన్సిపాల్ గా పార్టీ మండల కార్యదర్శి తోట నాగేశ్వరావు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, మండల నాయకులు తుము సుధాకర్, వనమా చిన్న సత్యనారాయణ, షేక్, మజీద్, వెంకట్ రెడ్డి, షేక్ షైనా బి, జాన్ బి, వెంకట నారాయణ, కిలారు శ్రీనివాసరావు ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన ఇద్దరు పోలీసు అధికారులను ఘనంగా సత్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు





**భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/కొత్తగూడెం/జూన్30/అక్షరం న్యూస్ :** పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన ఏఎస్ఐ గురునాదం, ఏఆర్ఎస్సై అబ్బయ్య లను ఎస్పీ రోహిత్ రాజు తన కార్యాలయంలో ఆదివారం ఘనంగా సత్కరించారు.స్పెషల్ బ్రాంచ్ నందు ఏఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న గురునాదం, జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ నందు ఏఆర్ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న అబ్బయ్య లు పోలీసు శాఖలో తమ సర్వీస్ ను ముగించుకొని పదవీ విరమణ పొందడం జరిగింది. గత 40 సంవత్సరాలుగా క్రమశిక్షణతో పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలు అందించిన ఈ ఇద్దరు అధికారులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. పదవీ విరమణ అనంతరం ప్రభుత్వం నుంచి వారికి చెందాల్సిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులకు సూచించారు. అనంతరం పదవీ విరమణ పొందిన పోలీసు అధికారుల కుటుంబ సభ్యులకు వివరాలను అడిగి తెలుసుకున్నారు. తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపాలని తెలిపారు. భవిష్యత్తులో ఏ విధమైన సహాయం కావాలన్నా వెంటనే తమను సంప్రదించాలని వారికి తెలియజేశారు. పదవీ విరమణ పొందిన ఇద్దరు అధికారులు పోలీసు శాఖలో తమ అనుభవాలను ఎస్పీ తో పంచుకున్నారు. అనంతరం జిల్లా పోలీసు శాఖలో వారు అందించిన సేవలకు గాను ఎస్పీ వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు శ్రీనివాసరావు, ఎస్బి ఎస్సై శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ కార్యాలయం ప్రధాన ద్వారం ప్రారంభం



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), జూన్ 30:** మండల పరిషత్ కార్యాలయం ముందు నిర్మాణం పూర్తయిన ప్రహరి గోడతో పాటు ప్రదాన ద్వారం గేటును ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదివారం ప్రారంబించారు. ఈ సందరంగా కార్యాలయం ఆవరణలో ఆయన పూల మొక్కను నాటారు. కార్యక్రమంలో ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్, జెడ్పిటిసి బొల్లం అజయ్ ,వైస్ ఎంపీపీ రంగమ్మ బిక్కునాయక్,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, పిఆర్ డిఈ సిహెచ్.శ్రీనివాస్, రంగోజు ఈశ్వరయ్య, కొలిపాక మల్లేష్, నీలం యువరాజ్, అల్లిబిల్లి కృష్ణ, షబ్బీర్ మియా, బొల్లపల్లి కుమారస్వామి, పేర్ని రవి,నామాల బుచ్చయ్య, దేవేందర్ రెడ్డి, గొరిగి రవి తూముకుంట్ల సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## విస్తృతంగా వాహనాల తనిఖీ



**ములుగు/నూగూరు వెంకటాపురం/జూన్ 30/ అక్షరం న్యూస్:** మండల పరిధిలోని పాత్రాపురం పంచాయతీలో గల పాలెంగ్రామ సమీపంలో ప్రధాన రహదారిపై పోలీసులు విస్తృతంగా వాహనాల తనిఖీ నిర్వ హించారు.ఆదివారం సాయంత్రం ఎస్సై కొప్పుల తిరుపతి ఆధ్వర్యంలో చర్ల నుండి వెంకటాపురం వచ్చి వెళ్లే వాహనాలను నిలిపి క్షుణ్ణంగా తనిఖీ చేశారు.వాహనాల్లో ఉన్న సామాగ్రిని పరిశీలిం చారు.తనిఖీల్లో వాహనాలకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను,డ్రైవింగ్ లైసెన్స్,ఇన్సూరెన్స్ పత్రాలను పరిశీలించారు.అపరిచిత వ్యక్తుల సమాచారాన్ని రాబట్టారు.వాహన దారులు వాహనాలకు నెంబర్ ప్లేట్లను కలిగి ఉండాలని సూచించారు.కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ ధరించాలని అన్నారు.ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించా లన్నారు.మద్యం సేవించి వాహనాలను నడపొ ద్దని అన్నారు.వాహనదారులు రవాణాశాఖ నిబంధనలను పాటించాలన్నారు.పరిమితికి మించిన వేగంతో వాహనాలను నడపొద్దని వాహనదారులకు సూచించారు.వాహన దారులు తప్పనిసరిగా ధ్రువీకరణ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్,ఇన్సూరెన్స్ కలిగి ఉండాల న్నారు.ఈ కార్యక్రమంలో సివిల్ పోలీస్ సిబ్బంది సిఆర్పిఎఫ్ జవాన్లు పాల్గొ న్నారు.

## మైనర్లు వాహనాలు నడిపితే క్రిమినల్ కేసులే..

**-వారి భద్రత తల్లిదండ్రుల బాధ్యతే..- నెంబర్ ప్లేట్ ట్యాపరింగ్ చేసిన, సగం నెంబర్ ప్లేట్ కలిగి ఉన్న వాహనదారులపై క్రిమినల్ కేసులే.**
**- మద్యం త్రాగి వాహనాలు నడిపితే, మీ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలు కూడా ప్రమాదంలో పడతాయి.**
**- వాహనదారులకు వేములవాడ డిఎస్పీ నాగేంద్ర చారి హెచ్చరిక.**



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జూన్ - 30 (అక్షరం న్యూస్):** జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు వేములవాడ సబ్ డివిజన్ పరిధిలో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ లో మైనర్ డ్రైవింగ్ 102, విత్ ఔట్ డ్రైవింగ్ లైసెన్స్ 194, సెల్ ఫోన్ డ్రైవ్ 156, విత్ ఔట్ నెంబర్ ప్లేట్: 241, డ్రంక్ అండ్ డ్రైవ్ 126, ఓపెన్ డ్రింకింగ్ 124 విత్ ఔట్ హెల్మెట్ 280, మొత్తం: 1223 కేసులు చేసినట్లు డిఎస్పీ ప్రకటనలో పేర్కొన్నారు. డిఎస్పీ నాగేంద్ర చారి మాట్లాడుతూ.. మైనర్ పిల్లలు వాహనాలు నడిపితే ఇకపై క్రిమినల్ కేసులు నమోదు చేయబడుతాయని, వారి భద్రత తల్లిదండ్రుల బాధ్యతే అని, మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే ఇక నుండి నడిపిన వారితో పాటు వాహన యాజమానులపై కూడా క్రిమినల్ కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు. అట్లాగే డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనాలు నడపడం, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకపోవడం, నెంబర్ ప్లేట్ ట్యాంపరింగ్ చేయడం, సగం సగం నెంబర్ ప్లేట్లు కలిగి ఉండటం మద్యం త్రాగి వాహనాలు నడిపితే మీ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలు ప్రమాదంలో పడతాయని హెచ్చరించారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం చట్టరీత్యా నేరమని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609